ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి – ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 92 మంగళవారం 17 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 92 Tuesday 17 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# ఈనెల 20న రాష్ట్ర బడ్జెట్
# 31 వరకు అసెంబ్లీ సమావేశాలు!

- స్పీకర్ ఛాంబర్‌లో ముగిసిన బీఏసీ సమావేశం
- ఈనెల 20న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- నేడు, రేపు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- స్పీకర్ ఛాంబర్‌లో ముగిసిన బీఏసీ సమావేశం
- ఈ నెల 23, 24, 25, 26 తేదీల్లో బడ్జెట్‌పై సాధారణ చర్చ, పద్దులపై చర్చ
- ఆదివారాలు కూడా సమావేశాలు కొనసాగించాలని ఇతర పార్టీలు అభిప్రాయం వ్యక్తం చేశాయి
- బీఏసీ సమావేశం అనంతరం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం
- అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని సీఎం ఆదేశించారు



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 16 :**
స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం ముగిసింది. బీఏసీ సమావేశంలో భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, హరీశ్‌రావు, కేపీ వివేకానందగౌడ్, బీజేపీ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి, అక్బరుద్దీన్ (ఎంఐఎం), కూనంనేని సాంబశివరావు (సీపీఐ) పాల్గొన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్ని రోజులు నిర్వహించాలనే విషయంపై చర్చించారు. ఈ నెల 20న అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ నెల 23, 24, 25, 26 తేదీల్లో బడ్జెట్‌పై సాధారణ చర్చ, పద్దులపై చర్చ జరగనుంది. నేడు, రేపు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఈ నెల 31 అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఆదివారాలు కూడా సమావేశాలు కొనసాగించాలని ఇతర పార్టీల అభిప్రాయం - మిగతా 2 లో

## ఎమ్మెల్యేలకు
# సీఎం రేవంత్ రెడ్డి క్లాస్



- సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్
- పలువురి ఎమ్మెల్యేల తీరుపై ఆయన అసహనం వ్యక్తం
- అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు
- ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సీఎం రేవంత్ సూచించారు
- సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్

**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 16 :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారు. పలువురి తీరుపై ఆయన అసహనం - మిగతా 2 లో


2 లో

బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా
# గవర్నర్ ప్రసంగం

- హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శుక్లా మాట్లాడారు
- ఉచిత బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయని గవర్నర్ తెలిపారు


2 లో

## ఏమిటీ
# అర్ధరాత్రి బదిలీలు...?

- కేంద్ర ఎన్నికల సంఘంపై మమత ఆగ్రహం
- బెంగాల్‌లో కీలక అధికారులను బదిలీ చేసిన ఈసీ
- ఈసీ నిర్ణయంపై సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం
- బీజేపీకి అనుకూలంగా ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపణ
- ఎన్ని మార్పులు చేసినా బెంగాల్‌లో ప్రభుత్వం మారదని స్పష్టం
- తన ఇంటిపై కూడా దాడి జరిగే అవకాశం ఉందని మమత వ్యాఖ్య

## మోదీ పర్యటనకు, ఇరాన్‌పై
# దాడికి సంబంధం లేదు



- ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్
- మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన రెండ్రోజుల తర్వాత ఇరాన్‌పై దాడి
- ఈ దాడులకు భారత్ మద్దతిస్తున్నట్టుగా విపక్షాల విమర్శలు
- మోదీ పర్యటనకు ముందు నుంచే పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయన్న రువెన్

**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 16 :**
పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో భారత ప్రధాని మోదీ పర్యటనపై వస్తున్న విమర్శలకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ స్పష్టతనిచ్చారు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటనకు, ఆ వెంటనే ఇరాన్‌పై జరిగిన దాడులకు ఎలాంటి సంబంధం లేదని - మిగతా 2 లో

## భారత్‌కు
# భారీ ఊరట

- క్షేమంగా ముంద్రా పోర్టుకు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌కు ఇంధన సరఫరా విషయంలో భారీ ఊరట లభించింది
- నౌకలో సుమారు 45,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ
- ఇండియాకు చెందిన 'శివాలిక్', 'నందా దేవి' అనే రెండు నౌకలు కలిపి మొత్తం 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని భారత్‌కు తీసుకువస్తున్నాయి
- శివాలిక్ ఇప్పటికే తీరానికి చేరుకోగా, 'నందా దేవి' అనే మరో ట్యాంకర్ నేడు రానుంది



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 16 :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌కు ఇంధన సరఫరా విషయంలో భారీ ఊరట లభించింది. ఖతార్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ)తో బయలుదేరిన 'శివాలిక్' అనే భారత నౌక, అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని దాటి సోమవారం సాయంత్రం 5 గంటలకు గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. ఈ నౌకలో సుమారు 45,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ - మిగతా 2 లో

# పొట్టి శ్రీరాములు సంకల్ప బలం ఎంతో గొప్పది


2 లో

- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- పొట్టి శ్రీరాములు గురించి గాంధీ వ్యాఖ్యలను గుర్తు చేసిన పవన్ కళ్యాణ్
- శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే చాలు, ఒక ఏడాదిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను అని గాంధీజీ అన్నారు


2 లో

## రామాయపట్నం నుంచి
# కడపకు రైల్వే లైన్

- కేంద్రం ఓకే చెప్పిందన్న సీఎం చంద్రబాబు
- ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలకమైన ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- నూతనంగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష

## ఏపీలో
# 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'

- పొట్టి శ్రీరాముల త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం ఆవిష్కరణ
- విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్, మాధవ్
- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా 58 అడుగుల భారీ కాంస్య విగ్రహం
- అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, స్టాట్యూ ఆఫ్ యూనిటీ తరహాలో ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు




**వార్త సంధ్య, అమరావతి, మార్చి 16 :**
రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, మంత్రులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. విగ్రహ - మిగతా 2 లో

# సంపాదకీయం

## నివాసయోగ్య నెలవులుగా నగరాలు

ఢిల్లీ ఏమవుతోంది? నా ఢిల్లీ కోసం రోదిస్తున్నాను. ఏదీ ఆ ఢిల్లీ? అభివృద్ధి అస్తవ్యస్తతలో ఆత్మను కోల్పోయిన నగరమది. అవును, ఢిల్లీ నా ఊరు. మా కుటుంబంలో అనేక తరాల వారి చరిత్ర ఢిల్లీతో ముడివడివున్నది. విమల వాయు వీచికలు, నిర్మలమైన నీరు, మనిషి ప్రాథమిక శ్రేయస్సుకు అవసరమైన ప్రతిదీ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే ఆరాటం నడిపించిన నా వృత్తి జీవితాన్ని చాలావరకు ఈ ఢిల్లీ నగరంలోనే గడిపాను. ఎటు చూసినా, ఎల్లెడలా చెత్తా చెదారం; రోడ్లపై గుంతలు; వాహనాల రాకపోకల్లో క్రమ రాహిత్యం; రద్దీ, రద్దీ, రద్దీ. చట్టవిరుద్ధంగా నిర్మాణమైన భవనాలు; రోడ్ల నిర్వహణను అస్తవ్యస్తం చేస్తున్న వాహనాల పార్కింగ్; నగరవాసుల తాగునీటి అవసరాలను బొత్తిగా తీర్చలేకపోతున్న మంచినీటి సరఫరా; చెంతనే సాగుతున్న, ఎవరికీ పట్టని యమునానది ఇప్పుడు ఒక మురుగునీటి వాహిని... సరే ఢిల్లీని అపఖ్యాతిపాలు చేసిన వాయుకాలుష్యం... నగర సమస్యలు ఎన్నని చెప్పను? వాటికి పరిమితి లేదు. అయినా చెప్పడమెందుకు? ఢిల్లీవాసులకు అవి నిత్య అనుభవాలే కదా. ఇప్పుడు మనం అడగవలసిన ప్రశ్నలు పట్టణ సేవల పరిస్థితిని సరి చేయడం సాధ్యమవుతుందా? లేక బాగు చేయలేనంతగా ఆ సేవలు అధ్వానమైపోయాయా? ఆవేదనతో ఈ ప్రశ్నలు అడుగుతున్నాను. పౌర సదుపాయాలు మృగ్యమైపోవడం పట్ల ఎవరిపై ఆగ్రహం వ్యక్తం చేయాలి? ఈ అనుభవాల నుంచి మనం పాఠాలు నేర్చుకుని మన సువిశాల దేశంలో మరే నగరమూ మరో ఢిల్లీలా కాకుండా జాగ్రత్త పడాలని చెప్పేందుకే నా యీ గోస అంతా. మరింత స్పష్టంగా చెప్పాలంటే భారతీయ నగరాలు అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఢిల్లీలా మహా అస్తవ్యస్త ప్రదేశాలుగా పరిణమించకుండా మనం జాగరూకత వహించాలి.ఇది చాలా ముఖ్యం. పట్టణీకరణే వైట్ కాలర్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ప్రాథమిక ఆలంబనగా ఉన్నది. పాశ్చాత్య దేశాలు ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి వలసలను గతంలో వలే ఆమోదించడం లేదు. ఈ పరిస్థితుల్లో యువ, నిపుణ కార్మికులకు స్వదేశంలోనే జీవనోపాధి అవకాశాలు అందివస్తున్నాయి. అయితే యువ భారతీయులకు మంచి ఆదాయాన్ని సమకూర్చడమే కాదు, అంతకంటే ముఖ్యమైన అవసరాలను తీర్చవలసి ఉన్నది. వారికి, వారి పిల్లలకు నాణ్యమైన జీవన పరిస్థితులను కల్పించాలి. మాల్స్, రెస్టారెంట్స్, నైట్ లైఫ్ మాత్రమే కాదు కొన్ని ప్రాథమిక అవసరాలను తప్పనిసరిగా సమకూర్చాలి. నిర్మలమైన నీరు, స్వచ్ఛమైన గాలి, విద్య, గృహ వసతి లేకపోతే ఎలా? ప్రతిభావంతులను ఆకర్షించి వారి సేవలను స్థిరంగా ఉపయోగించుకునేందుకు ఇవన్నీ అవసరం. మరింత స్పష్టంగా చెప్పాలంటే జీవనయోగ్యమైన నగరాలను అభివృద్ధిపరచుకోవాలి. నగరాలలో జనాల చలనశీలతకు ప్రణాళికలు రూపొందించాలి. రోడ్లు నిర్మించడమే సరిపోదు. ఇది చాలా కీలకమైన విషయం.ప్రజల చలనశీలత అనేది వారి గృహవసతి, జీవనోపాధులతో ముడివడి ఉన్నది. నగరాలు పెరుగుతున్న కొద్దీ భూమి ధరలు కూడా పెరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలే చిన్న ఫ్లాట్‌ను కూడా కొనుక్కోలేని క్లిష్ట స్థితిలో ఉంటే, ఇక పేదల సంగతి చెప్పేదేముంది? నగర సేవా రంగానికి వీరు కీలకమైనవారు. 'అనధికారిక' చట్టవిరుద్ధ కాలనీలలో లేదా మురికివాడల్లో వీరు నివసిస్తున్నారు. విషాదమేమిటంటే వీరు నివసించే ప్రాంతాలు నగర పర్యావరణ పరిరక్షణకు కీలకమైనవి. సాధారణంగా హరిత ప్రాంతాలు, నీటి వనరుల సమీపాన అవి ఉంటున్నాయి.దుర్భర జీవన పరిస్థితులను భరించడం, నగర జీవన యాతనలను సహించడం నగరవాసులకు తప్పనిసరి. గృహ వసతి చౌకగా లభించే శివారు ప్రాంతాల్లో నివసించడం వారికి అనివార్యమైపోయింది. అక్కడి నుంచి పని ప్రదేశాలకు వారు రోజూ రాకపోకలు సాగిస్తుంటారు. మధ్యతరగతి ప్రజలు కూడా నగర శివారు ప్రాంతాల్లోనే ఉంటున్నారు. నగరంలో ఉన్న తమ కార్యాలయాలకు వెళ్లేందుకు, తిరిగి ఇళ్లకు చేరుకునేందుకు వారు చాలావరకు వ్యక్తిగత వాహనాలపై ఆధారపడుతున్నారు. దీని వల్ల నగరంలోని రోడ్లపై రద్దీ పెరుగుతోంది. ఏ విధంగా చూసినా నగరమే అన్ని విధాలా నష్టపోతోంది.నగరాలు పెరుగుతున్నాయి.. విస్తరిస్తూ పెరుగుతున్నాయి. ఈ పెరుగుదలలో అతి ముఖ్యభాగం ఆ అభివృద్ధికి 'వెన్నెముక'గా చెప్పితీరాల్సింది ప్రజా రవాణా సదుపాయాలు. శివారు ప్రాంత ప్రజలు నగరంలోని తమ పని ప్రదేశాలకు వచ్చి వెళ్లేందుకు అనువుగా ఈ రవాణా సదుపాయాలను ఒక ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిపరచాలి. ప్రజలు నడిచి వెళ్లగలగాలి లేదా సైకిల్‌పై వెళ్లాలి. బస్సుల్లో ప్రయాణించాలి లేదా మెట్రో సదుపాయాన్ని ఉపయోగించుకోవాలి. అవసరమైన పక్షంలో మాత్రమే కారును ఉపయోగించుకోవాలి. ఒక ఆధునిక నగరం.. నిత్యం రవాణా స్తంభనతో సతమతమవుతూ ఉండే ఢిల్లీ, బెంగళూరులా ఉండకూడదు సరే, ఇతర మౌలిక సదుపాయాల విద్య, వైద్యం, మంచి నీరు మొదలైనవి ఆవశ్యకతను విస్మరించలేము. నగరాలను నివాసయోగ్యంగా చేసేవి ఇవే కదా. అయితే మాస్టర్ ప్లాన్‌ను అమలుపరచడం కంటే మరేదీ అత్యంత ముఖ్యమైనది కాదు. ఢిల్లీ మాస్టర్ ప్లాన్ బహుశా బ్రిటిష్‌వారి కాలం నాటిదై ఉంటుంది. ఉల్లంఘనే దాని ఆచరణగా ఉన్నది సుమా!చెప్పవచ్చినదేమిటంటే పట్టణ పరిపాలన స్వరూప స్వభావాలపై దృష్టి కేంద్రీకరించడం చాలా ముఖ్యం. మన నగరాలలో పూర్తిగా అసంబద్ధ పాలనా పద్ధతులు ఉన్నాయి. ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు.. ఆ తరువాత వారు తమ బాధ్యతలు నిర్వర్తించడానికి వీలులేకుండా చేస్తారు. తత్ఫలితంగా తమకు ఏది లాభప్రదమో అది చేసేందుకే వారు ప్రాధాన్యమిస్తారు. దీంతో అస్తవ్యస్తత మరింత పెరుగుతుంది. దేశ పాలక వర్గాలు నివసించే న్యూఢిల్లీలో ఆ నగరానికి ప్రజాస్వామ్య పాలన పనిచేయకుండా చేస్తున్నారు. కొంతమంది అధికారులు నగర పాలన చేస్తున్నారు. ఈ అలవాటు ఇతర నగరాలకు కూడా వేగవంతంగా వ్యాపిస్తోంది. పట్టణీకరణ స్వభావం వనరుల దక్షతతో ఉండాలి, జీవనోపాధులను సంరక్షించాలి, పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చాలి. బాలలకు పాఠశాలలు, ఆట మైదానాలు సమకూర్చేదిగా ఉండాలి. ఢిల్లీ తరహా నగర నిర్మాణ స్వప్నాలను త్యజించినప్పుడే అవి సుసాధ్యమవుతాయి.

## ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్

**మొదటిపేజీ తరువాయి** – వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు. బయట చిట్‌చాట్‌లు మానివేయాలని అన్నారు.ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పే సమస్యలకు స్పందించాలని అన్నారు. ఇక నుంచి తాను కూడా ఎమ్మెల్యేలకు సమయం ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షాల ప్రతి అంశానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు.ఇప్పటి సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం మినహాయించవచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు. తాము ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.సభలో మాట్లాడే సమయంలో విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బీఆర్ఎస్ హయాంలో జానారెడ్డి, మల్లు భట్టివిక్రమార్కలకు కూడా మైక్ ఇవ్వని సందర్భాలు ఉన్నాయని, కానీ తాము ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తున్నామని అన్నారు.రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పార్టీ, ప్రభుత్వం లైన్‌లోనే స్పందించాలని సూచించారు.

## భారత్‌కు భారీ ఊరట

**మొదటిపేజీ తరువాయి** – ఉంది.ప్రభుత్వ రంగ సంస్థ అయిన షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 'శివాలిక్', 'నందా దేవి' అనే రెండు నౌకలు కలిపి మొత్తం 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని భారత్‌కు తీసుకువస్తున్నాయి. శివాలిక్ ఇప్పటికే తీరానికి చేరుకోగా, 'నందా దేవి' అనే మరో ట్యాంకర్ రేపు ఉదయం గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు రానుంది. ఈ విషయాన్ని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ సిన్హా ధృవీకరించారు.పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని సిన్హా స్పష్టం చేశారు. ప్రస్తుతం హార్ముజ్ జలసంధికి పశ్చిమాన 22 భారత నౌకలు ఉన్నాయని, వాటిలో 611 మంది సిబ్బంది ఉన్నారని తెలిపారు. వీటితో పాటు, యూఏఈ నుంచి సుమారు 81,000 టన్నుల ముడిచమురుతో వస్తున్న 'జగ్ లాడ్కీ' నౌక కూడా ముంద్రా పోర్టుకు వస్తోందని, ఆ నౌకలోని సిబ్బంది కూడా క్షేమంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు.ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో దాదాపు 20 శాతం హార్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో, అధికారులు నౌకల కదలికలను నిశితంగా గమనిస్తూ, షిప్పింగ్ లైన్లకు అవసరమైన మద్దతును అందిస్తున్నారు.

## మోదీ పర్యటనకు, ఇరాన్‌పై దాడికి సంబంధం లేదు

**మొదటిపేజీ తరువాయి** – ఆయన తేల్చి చెప్పారు.ప్రధాని మోదీ ఫిబ్రవరి 25-26 తేదీల్లో ఇజ్రాయెల్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రెండు రోజుల తర్వాత (ఫిబ్రవరి 28న) ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించాయి. ఈ క్రమాన్ని ఉటంకిస్తూ, పశ్చిమాసియా ఉద్రిక్తతలకు భారత్ మద్దతు ఇస్తోందన్నట్లుగా విపక్షాలు చేస్తున్న విమర్శలను ఇజ్రాయెల్ రాయబారి తోసిపుచ్చారు. ఆ ప్రాంతంలో పరిస్థితులు మోదీ పర్యటనకు ముందు నుంచే అస్థిరంగా ఉన్నాయని, ఆపరేషన్ చేపట్టేందుకు తమకు అవకాశం వచ్చినప్పుడే దాడులు చేశామని ఆయన వివరించారు. మోదీ ఇజ్రాయెల్ పర్యటన పూర్తిగా రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ఉద్దేశించినదని, దీనిని సైనిక చర్యలతో ముడిపెట్టడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.

# ఏపీలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'

**మొదటిపేజీ తరువాయి** – ఆవిష్కరణ అనంతరం మంత్రులతో కలిసి సీఎం చంద్రబాబు పొట్టి శ్రీరాములు స్మృతివనం నిర్మాణ పనుల్ని పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, స్టాట్యూ ఆఫ్ యూనిటీ తరహాలో ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉందని వ్యాఖ్యానించారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగు వారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలను లెక్క చేయకుండా తెలుగు వారి రాష్ట్రం కోసం పోరాడారన్నారు.పొట్టి శ్రీరాములు త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కేంద్రం నాంది పలికిందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఐదు దశాబ్దాల్లో అనునిత్యం అనేక విషయాల్లో పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో పోరాడారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. భార్య, పిల్లలు చనిపోయిన తర్వాత బాధను దింగమింగి దేశం కోసం పోరాడారని ఉద్ఘాటించారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం 29 రోజుల నిరాహార దీక్ష చేశారని సీఎం తెలిపారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలన్నారు.

**రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర :** తెలుగు జాతి గతంలోనూ ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్ర రాజధాని కర్నూలు, ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌గా ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించిందన్నారు. ఆ తర్వాత అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానులన్నవారు, అసలు రాజధానే లేని పరిస్థితి తెచ్చారని దుయ్యబట్టారు. ఇప్పుడు ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతోందన్నారు.తెలుగు జాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది, వివిధ సందర్భాల్లో కలిసి ఉందన్నారు. తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయని గుర్తు చేశారు. రాజధానితో గత పాలకులు ఆటలాడటం బాధేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ముందుగా ఎవ్వరూ గుర్తించని విధంగానే, ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రైతుల త్యాగం ఓ స్ఫూర్తి, చరిత్ర అని గుర్తు చేసుకున్నారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్రని కొనియాడారు.

**అమరజీవి జలధార పేరుతో జలజీవన్ మిషన్ :** భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు పొట్టిశ్రీరాములు అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలుగు జాతి ఉనికి కోసం ఆత్మార్పణ చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్రరాష్ట్రం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవటానికి కారకులైన మహనీయుడిని స్మరించుకోవటం అందరి బాధ్యత అని అన్నారు. త్యాగానికి ప్రతిరూపంగా 58 అడుగుల విగ్రహం రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయటం గొప్ప విశేషమన్నారు.అమరజీవి జలధార పేరుతో జలజీవన్ మిషన్‌ను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని పవన్‌కల్యాణ్ వెల్లడించారు. నీరు తాగే ప్రతి ఒక్కరూ పొట్టిశ్రీరాములు పేరును స్మరించుకోవాలనే ఈ పేరు పెట్టామన్నారు. దాదాపు రూ.10వేల కోట్లతో 7వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమరజీవి జలధార పేరుతోనే వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పొట్టి శ్రీరాములు వారసులతో కూర్చుని కార్యక్రమంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజధాని నడిబొడ్డున 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన చంద్రబాబు, లోకేశ్‌లకు పవన్‌కల్యాణ్ అభినందనలు తెలిపారు.

**పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్ :** మరణం లేని గొప్ప శక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం ఈ స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్ అని అన్నారు. తాను తెలుగువాడిని అని గర్వంగా చెప్పుకునే గౌరవం అందించిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అనతికాలంలోనే పొట్టిశ్రీరాములు విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేశామని తెలిపారు. పొట్టి శ్రీరాములు చరిత్ర భావితరాలు గుర్తు పెట్టుకునేందుకే ఈ భారీ విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని మంత్రి వివరించారు.నిస్వార్థ పోరాటం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని అన్నారు. వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం అన్నట్లుగా నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రం సాధించారని గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి అడుగు వేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ప్రపంచ చిత్ర పటాన్ని రూపొందించిన మర్కటర్ తరహాలో ఆంధ్ర రాష్ట్ర రూపానికి పొట్టిశ్రీరాములు కారకులయ్యారని తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్ విడుదల చేసేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. అనంతరం తపాలా శాఖ రూపొందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్‌లను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్‌లు ఆవిష్కరించారు. అమరావతి అభివృద్ధి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో చేపట్టబోయే కార్యక్రమాలపై ఏవీ ప్రదర్శించారు.

## పొట్టి శ్రీరాములు సంకల్ప బలం ఎంతో గొప్పది

**మొదటిపేజీ తరువాయి** - అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ వేడుక తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచింది. ఈ విగ్రహాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... "శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే చాలు, ఒక ఏడాదిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను" అని గాంధీజీ అన్నారంటే, ఆయన సంకల్ప బలం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చని కొనియాడారు. రాజధాని ప్రాంతంలో ఇంతటి మహోన్నతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు మన చరిత్రను అందించినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములుని ప్రత్యక్షంగా కలిసే అవకాశం



పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేశ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రామాయపట్నం నుంచి కడపకు రైల్వే లైన్

**మొదటిపేజీ తరువాయి** - ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలకమైన ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులలో కార్గో కార్యకలాపాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని స్పష్టం చేశారు.ఈ మూడు పోర్టుల ద్వారా పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకల నుంచి సరుకు రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) రిఫైనరీ ఏర్పాటు తర్వాత రామాయపట్నం పోర్టు ఒక ప్రధాన కంటైనర్, బల్క్ కార్గో కేంద్రంగా మారుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. రామాయపట్నం నుంచి కడప స్టీల్ ప్లాంట్ వరకు ప్రత్యేక రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు.పోర్టులకు సమీపంలో పోర్టు టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడం ద్వారా వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయని, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కూడా అపార అవకాశాలు ఉన్నాయని సీఎం దిశానిర్దేశం చేశారు. రెండో దశలో చేపడుతున్న బుడిగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా చూడటమే లక్ష్యమని, తద్వారా ఏపీ ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణంతో అక్కడి ఓడరేవులు ఇబ్బందుల్లో ఉన్నాయని, ఈ తరుణంలో భారత్‌లోని తూర్పు తీర పోర్టులే సురక్షితమన్న భావన బలపడుతోందని సీఎం అన్నారు. ఈ అవకా శాన్ని అందిపుచ్చుకుని, ఏపీ పోర్టులను కార్గో రవాణాలో గేమ్ ఛేంజర్‌గా మార్చాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు,ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న రాష్ట్ర బడ్జెట్ , 31 వరకు అసెంబ్లీ సమావేశాలు !

**మొదటిపేజీ తరువాయి** – వ్యక్తం చేశాయి. ఉగాది, రంజాన్, శ్రీరామనవమి మినహా అన్ని రోజులు నడపాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో మూడవ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని, ప్రభుత్వ ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ ప్రసంగంలో వివరించారని, గవర్నర్ ప్రసంగం మన ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇక గత ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని, మన భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే దానిపై దృష్టిసారించాలని సూచించారు.బీఏసీ సమావేశం అనంతరం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సభ్యులంతా సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎమ్మెల్యేలు మాట్లాడేలా మంత్రులు సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు మాట్లాడేందుకు తాను కూడా సమయం ఇస్తానని తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీఎల్పీ భేటీకి పలువురు ఎమ్మెల్యేలు రాకపోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చే సమాచారం కలిగి ఉండాలని సూచించారు.సభలో మాట్లాడే అంశాలపై విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని, సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని ఆదేశించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమకు సబ్జెక్ట్ మాట్లాడటానికి కూడా సమయం ఇవ్వలేదని, సీఎల్పీ నేతగా ఉన్న భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని గుర్తు చేశారు.సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నన్ను సభకు రాకుండా చేశారని, అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని సీఎం ఆదేశించారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని, సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాలు పర్యటించి సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని, ఇది మన ప్రభుత్వమని, ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్ నే వచ్చే ఎన్నికలకు ఎజెండా అవుతుందని స్పష్టం చేశారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని, 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని ఆదేశించారు.

## బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగం

**మొదటిపేజీ తరువాయి** – హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రజాకేంద్రీకృత పాలన ప్రభుత్వం విధానమని అన్నారు.విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుందని తెలిపారు. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్‌ను అనుసరిస్తున్నామని అన్నారు. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుకుంటుందని అంచనాలు ఉన్నట్లు తెలిపారు.ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని గవర్నర్ తెలిపారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. జీహెచ్ఎంసీని ఇటీవల మూడు కార్పొరేషన్లుగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించినట్లు తెలిపారు. బయో ఆసియా సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు.ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానంగా కొనసాగుతోందని అన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. ఈ రంగంలో 9.39 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయని అన్నారు. గత సంవత్సరం వర్షాకాలంలో రూ.8,744 కోట్లు రైతు భరోసా కింద ఇచ్చామని వెల్లడించారు. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కొత్తగా తమ ప్రభుత్వం 15.12 లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని, 3.38 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయని అన్నారు. స్వయం సహాయక బృందాలకు లక్ష కోట్ల రూపాయల రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టామ ని అన్నారు. ఈగల్ ప్రత్యేక సంస్థ ద్వారా డ్రగ్ సమస్యలను నిర్మూలిం చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నియామక బోర్డులను సంస్కరించినట్లు తెలిపారు. 67,763 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని గవర్నర్ తెలిపారు.

## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు...?



**మొదటిపేజీ తరువాయి** – పశ్చిమ బెంగాల్‌లో కీలక ఉన్నతాధికారులను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ చేయడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్ధరాత్రి వేళ ఈ బదిలీలు చేపట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కనుసన్నల్లోనే ఈసీ పనిచేస్తోందని, ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించారు.సోమవారం అర్ధరాత్రి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జేపీ మీనాలతో పాటు డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ను ఈసీ బదిలీ చేసింది. దీనిపై మమత ఘాటుగా స్పందించారు. "అర్ధరాత్రి ఒంటి గంటకు నాకు మెసేజ్ వచ్చింది. ఇలాంటి చర్యలు ఎప్పుడైనా చూశారా? చీఫ్ సెక్రటరీ ఒక బెంగాలీ మహిళ. ఆమెను తొలగించారు. వీళ్లు బెంగాలీలకు, మహిళలకు వ్యతిరేకులు" అంటూ కేంద్రంపై మండిపడ్డారు.గతంలో అధికారుల బదిలీకి ముందు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఈసీ కోరేదని, కానీ ఈసారి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని మమత ఆరోపించారు. "ఇదేమైనా ఢిల్లీ లడ్డూ అనుకుంటున్నారా? ఇది వాళ్ల జాగీరా?" అని ప్రశ్నించారు. డీజీపీగా ఉన్న పీయూష్ పాండే బెంగాలీ కాదని, ఆయనను కూడా తొలగించారని గుర్తు చేశారు. బీజేపీకి అనుకూలంగా పనిచేసే వారిని మాత్రమే ఎంపిక చేసుకుంటున్నారని విమర్శించారు.వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "మీరు అన్నీ మార్చండి.. అయినా సరే బెంగాల్‌లో ప్రభుత్వం మారదు. ఇది నా మాట" అని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి శశి పంజా ఇంటిపై దాడి జరిగినట్లే, తన నివాసంపై కూడా దాడి చేసే అవకాశం ఉందని మమత ఆందోళన వ్యక్తం చేశారు. "ధైర్యం ఉంటే వచ్చి దాడి చేయండి. మేం ఎదుర్కొంటాం" అని సవాల్ విసిరారు. అదే సమయంలో, ప్రజలు సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే చర్యలకు లొంగవద్దని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి.



**తిరువూరు,మార్చి16(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం.** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఘనంగా నిర్వహించారు .ఇ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ,ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేసి తన ప్రాణాలను తెలుగు ప్రజల కొరకు అర్పించిన గొప్ప త్యాగమూర్తి అని,ఆయన మరణం తో దేశం లోనే మొట్టమొదటి భాషాప్రయుక్త రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు జరిగినదని,భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడని,తెలుగు ప్రజలకొరకు ఆయనచేసిన త్యాగం గూర్చి పెర్కొన్నరు.ఇ కార్యక్రమశీ లో తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు కొత్తగుండ్ల గోపాలకృష్ణ, ఇజ్జాడ జగన్నాథం, పర్వతం రామారావు, కె ఎల్ రావు,చావుల రంగయ్య, కొంగల ఆదాం, గరికపాటి నరసింహారావు, దుగ్గిరాల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పవిత్ర మాసం ముస్లింలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగినది

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి, మంథని, మార్చి 16 (వార్త సంధ్య) :** ముస్లీంలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ పండుగ అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలోని ఎల్ జి



గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లీం మత పెద్దలు, ముస్లీం సోదరులు మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీంలు ఎంతో భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు నిర్వహిస్తారని అన్నారు. రంజాన్ మాసం పరస్పర ప్రేమ,సౌభ్రాతృత్వం, దయాభావాన్ని పెంపొందించే పండుగ అని పేర్కొన్నారు. అందరు కలిసి రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయికల్ శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 16(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు మరియు ఈ యాసంగి పంట రైతు భరోసా నిధులను ఏలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని మరియు మండల కేంద్రంలో రెండు మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాసు వినతిపత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుంబల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా నిధుల విడుదల జాప్యము కారణంగా రైతులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి మరియు ఈ సీజన్ రైతు భరోసా నిధులను విడుదల చేయాలని అదేవిధంగా మండల కేంద్రంలో రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. మండలంలోని రైతులు ఈ సీజన్లో ఎక్కువగా మొక్కజొన్న పంటను సాగు చేసినారు కావున ఎక్కువ పంట దిగుబడి వచ్చేటువంటి అవకాశం ఉన్నందున మరియు రాయికల్ మండలానికి ప్రక్కన ఉన్నటువంటి మండలాలైన మేడిపల్లి, మల్లాపూర్, సారంగాపూర్ మండలాలకు చెందినటువంటి రైతులు కూడా వారు పండించినటువంటి మొక్కజొన్న ల కొనుగోలుకు రాయికలకు వస్తున్నారు. కావున ఒక కొనుగోలు కేంద్రము సరిపోక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ సీజన్లో రెండు మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి తగు సరైన వసతులను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు జిల్లాల గంగారెడ్డి, దమ్మా గంగారెడ్డి, జిల్లాల రాజారెడ్డి, పాతూరు జలపతి రెడ్డి, బోడుగం ముత్యం రాజు రెడ్డి, కుర్మ మహిపాల్ రెడ్డి, పాతూరి సురేష్ రెడ్డి, కడపటి మోహన్ రెడ్డి, పటేల్ గోపాల్ రెడ్డి, కుంభాల సంతోష్ రెడ్డి , జిల్లాల పెద్ద గంగారెడ్డి లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు**



**పెద్దపల్లి, మంథని, మార్చి 16 (వార్త సంధ్య) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రా రావు మరియు మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని మండల, పట్టణ అధ్యక్షులు విరబోయిన రాజేందర్, సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో సోమవారం మంథని ఎమ్మార్వో కి వినతి పత్రం ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఆసరా పెన్షన్ పెంపు , రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు 1200, మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం, విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీ, వంట గ్యాస్ సబ్సిడీ, పలు హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ అలాగే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకవేళ్ళాలని ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తోట మధుకర్, నియోజకవర్గ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ , మండల ప్రధాన కార్యదర్శిలు కొడారి దేవేందర్, బూడిద రాజు, సామల అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎల్కా సదానందం, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రేపాక శంకర్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కరెంగుల రాజశేఖర్, మాజీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బోయిని నారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, మండల కార్యదర్శి బూడిద విష్ణు, జిల్లా నాయకులు నరమల్లా కృష్ణ , సీనియర్ నాయకులు గుడ్ల గుర్వేశ్, నాయమల్ల విజయ్, జెట్టి శంకర్, ఎలకుర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లది యుద్ధోన్మాదం

**ప్రపంచ శాంతిని విచ్ఛిన్నం చేస్తున్న సామ్రాజ్యవాది శక్తులు**

**దేశ ప్రయోజనాలను అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతున్న కేంద్రం**

**కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో సామాన్యుడిపై పెరుగుతున్న ధరల భారం**

**నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను తక్షణమే నియంత్రించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**బస్టాండ్ సెంటర్‘లో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా**

**మానవహారం చేపట్టి ఖాళీ సిలిండర్లతో వినూత్న నిరసన**




**కొత్తగూడెం కార్పొరేషన్ మార్చి 16(వార్త సంధ్య) :** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లది యుద్ధోన్మాదమని, ఈ చర్యలు ప్రపంచ శాంతిని తీవ్రంగా విచ్ఛిన్నం చేస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా విమర్శించారు. దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండు సెంటర్లో మానవహారం చేపట్టి ఖాళీ సీలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నా కేంద్రం మౌనం వహించడం శోచనీయమని, అమెరికా ఒత్తిళ్లకు లొంగి కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తోందని మండిపడ్డారు. భారత ప్రభుత్వ ఆహ్వానం మేరకు నావికా విన్యాసాలకు వచ్చి వెళుతున్న ఇరాన్ నౌకను దేశ సముద్ర తీరంలో అమెరికా కూల్చివేస్తే కేంద్ర ప్రభుత్వం కనీసం ఖండించకపోవడం సిగ్గుచేటని, 160 మంది పిల్లలను బలి తీసుకున్నప్పుడు అమెరికా ఒత్తిడితో మాట్లాడకుండా మోకరిల్లడం దేశ సార్వభౌమాధికారానికి భంగకరమని విమర్శించారు. దేశ ప్రయోజనాలను అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో సామాన్యుడిపై ధరల భారం పెరుగుతోందని, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల వంటింటిపై మోయలేని భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ధరల పెరుగుదలను నియంత్రించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సామ్రాజ్యవాద దేశాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న కుట్రలను ప్రపంచ దేశాలన్నీ ఏకమై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు ఎం ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిర్మల, గోపి కృష్ణ, పి ధనలక్ష్మి, ధర్మరాజు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఆకాంక్ష, వాడే రాములు, మంద నాగలక్ష్మి, సత్యనారాయణాచారి, విజయలక్ష్మి, యూసుఫ్, షాహీన్, కైసర్, అబ్బులు, రాకేష్, సింగిరాల రమేష్, లక్ష్మీనారాయణ, మండల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు



**పెద్దపల్లి, మంథని, మార్చి 16 (వార్త సంధ్య) :** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదివారం మంథని పట్టణములో తాటికొండ కిష్టాస్వామి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అలాగే మంథని మండలం పోతారం గ్రామంలో ఏడ్ల వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

## దుబ్బాకలో విద్యార్థులకు అగ్నిప్రమాదాలు, ప్రకృతి విపత్తులపై అవగాహన




**దుబ్బాక ప్రతినిధి మార్చి 16(వార్త సంధ్య ) సిద్దిపేట జిల్లా :** దుబ్బాక పట్టణంలోని ది మాస్టర్ మైండ్స్ స్కూల్ లో సోమవారం అగ్నిమాపక సిబ్బంది మరియు ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ దుబ్బాక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవికాలంలో సంభవించే అగ్ని ప్రమాదాలను ఎలా నివారించాలి, అలాగే వరదలు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో మనల్ని మనం మరియు మన చుట్టూ ఉన్న వారిని ఎలా రక్షించుకోవాలో అగ్నిమాపక సిబ్బంది నరేష్ తమ బృందంతో కలిసి విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చూపిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రోళ్ల హరిబాబు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ




**పెద్దపల్లి, మంథని, మార్చి 16 (వార్త సంధ్య ) :** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించేందుకు కాంగ్రెస్ పార్టీ కమిటీ వేసేందుకు ముందుకు వచ్చింద నంకు హర్షనీయమని, ఉద్యమకారులను గుర్తించి అందరికీ 250 గజాల ఇంటి స్థలం, రూ.25 వేల పెన్షన్, హెల్త్ కార్డ్స్, ఉద్యమకారుడి ఐడి కార్డు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి, తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో వారు సోమవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రాష్ట్ర ఐటీ అండ్ ఇండస్ట్రీస్ మంత్రి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు వారికి పెన్షన్ ఇస్తామని పెట్టడం జరిగిందని, దీన్ని స్వాగతిస్తూ మరి కమిటీ కూడా ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారందరినీ గుర్తించాలని కోరుతున్నాం. కేవలం జైలుకు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదైన వాళ్ళనే కాకుండా పోరాటం చేసిన విద్యార్థి నాయకులను మరియు ఉద్యమకారులను అందరినీ కూడా పరిగణలోకి కమిటీ తీసుకోవాలని వారందరికీ కూడా ఉద్యమ ఫలాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. కమిటీ వేయడానికి ముందుకు వచ్చిన రాష్ట్ర ఐటి, ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు పొన్నం ప్రభాకర్ కు అద్దంకి దయాకర్ కు,కేశవరావు కు సీమ శ్రీనివాస్ కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని అన్నారు.

## పెనుగొలను లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు.





**గంపలగూడెం,మార్చి 16(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు నియోజకవర్గం. :** గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామంలో పలుచోట్ల సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుగొలను బస్టాండ్ సెంటర్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పెనుగొలను గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకులు తెనాలి వెంకటేశ్వర్లు, 99 వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ కే .లింగమ్మ ఆధ్వర్యంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆంధ్రప్రదేశ్ స్థాపన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు కారణజన్ముడని వక్తలు తెలిపారు .

## ఐక్యతతోనే బలమైన సమాజ నిర్మాణం సాధ్యం

**రంజాన్ పవిత్ర మాసం మానవాళికి క్రమశిక్షణ, దాతృత్వాన్ని నేర్పుతుంది**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**ఆత్మీయ ఇఫ్తార్ విందులో పాల్గొన్న సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్**



**కొత్తగూడెం కార్పొరేషన్ మార్చి 16 (వార్త సంధ్య) :** ఐక్యతతోనే బలమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణపరిధిలోని రామవరం జామా మసీద్‘లో సోమవారం జరిగిన ఇఫ్తార్ విందుకు అయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి ఒక అద్భుతమైన మార్గమని, ఉపవాస దీక్షలు మనిషిలో ఆధ్యాత్మిక చింతనను మరియు సహనాన్ని రెట్టింపు చేస్తాయని పేర్కొన్నారు. గంగా-జమున తహజీబ్‌కు ప్రతీకగా నిలిచే ఇఫ్తార్ విందులు కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య ప్రేమను, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. సమాజంలో శాంతియుత వాతావరణం వర్ధిల్లాలని, పేదలకు సహాయం చేయడం ద్వారానే పండుగ పరమార్థం సిద్ధిస్తుందని ఉద్ఘాటించారు. ముస్లిం సోదరులందరూ ఈ పవిత్ర మాసంలో ఆయురారోగ్యాలతో, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, నాయకులు నయీమ్ ఖురేషి, ఎస్ కె ఫహీమ్, మునిగడప వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి శంకర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన నల్లగట్ల స్వామిదాస్.



**తిరువూరు,మార్చి16(వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా విజయవాడ వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు తిరువూరు నియోజకవర్గ వై.ఎస్.ఆర్.సి.పి. ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్.ఇ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**విద్యుత్ కనెక్షన్లకు అటవీశాఖ క్లియరెన్స్ ఇవ్వాలి**

**అటవీశాఖ మొండివైఖరి వీడి రైతులకు వెసులుబాటు కల్పించాలి**

**సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి**

**డిఎఫ్ఓ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో పోడు రైతుల రాస్తారోఖో**



**భద్రాద్రి జిల్లా బ్యూరో మార్చి 16 (వార్త సంధ్య) :** భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో సాగులో ఉన్న పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించి, రైతులు సాఫీగా సాగుచేసుకునే వెసులుబాటు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి కోరారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో పోడు రైతులు డిఎఫ్ఓ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోఖో నిర్వహించి తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు మంజూరు చేసిన నేపథ్యంలో, ఆ భూముల్లో సాగుకు అవసరమైన విద్యుత్ కనెక్షన్లు పొందేందుకు అటవీశాఖ అధికారులు సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ శాఖ అధికారులు కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, అటవీశాఖ నుంచి సాంకేతికపరమైన క్లియరెన్స్ అందకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పోడు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న రైతుల పరిస్థితిని మానవీయ కోణంలో ఆలోచించి, తక్షణమే అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని అధికారులకు విన్నవించారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి, అటవీశాఖ అధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అనంతరం డిమాండ్ల వినతీపత్రాన్ని డిఎఫ్ఓకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సర్పంచులు జలీల్ పాషా, లింగయ్య, తాటి లక్ష్మణ్, రాంబాబు, ఈసం కృష్ణ, కారం నరేష్, జి. కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి తుమ్మల ఫోకస్



### కలెక్టర్‌తో భేటీ శ్రీరామనవమికి సీఎం రేవంత్ రాకకు భారీ ఏర్పాట్లు

### రూ.100 కోట్లతో భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన

### సాగునీటి, రైల్వే, రహదారి ప్రాజెక్టులపై కీలక ఆదేశాలు

**భద్రాద్రి జిల్లా బ్యూరో మార్చి 16 (వార్తా సంధ్య) :** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, భద్రాద్రి ఆలయ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే లైన్, పర్యాటక అభివృద్ధి అంశాలపై మంత్రి కీలక దిశానిర్దేశం చేశారు. శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రత, రవాణా, వసతి వంటి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూ.300 కోట్ల ప్రణాళికలో భాగంగా తొలి విడతలో రూ.100 కోట్లతో ప్రాకారం నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని మంత్రి తెలిపారు. అలాగే కొత్తగూడెం నుంచి భద్రాచలం వరకు రహదారి సుందరీకరణ పనులు ఉగాది నాటికి పూర్తి చేయాలని సూచించారు. సీతారామ డిస్ట్రిబ్యూటరీ భూసేకరణను త్వరగా పూర్తి చేసి యాతాలకుంట టన్నెల్‌లో మిగిలిన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 50 వేల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. పాండురంగాపురం మల్కానగిరి రైల్వే లైన్‌కు అనుమతి లభించిందని, మొదటి దశలో సారపాక వరకు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. ఈ రైల్వే లైన్ ద్వారా భద్రాద్రి పర్యాటక రంగానికి, బీపీఎల్, హెవీ వాటర్ ప్లాంట్లకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే భద్రాచలం జిల్లాలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూల భూమిని గుర్తించాలని, కొత్తగూడెంభువనగిరి రహదారిలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించి ప్రభుత్వ సబ్సిడీల ప్రయోజనాలు అందేలా చూడాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గంలో మరో మణిహారం:ఎల్బీనగర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 16:** ఆలేఖ్య టవర్స్ నుంచి ఎల్.బి.నగర్ ఫ్లై ఓవర్ల క్రింద నూతనంగా నిర్మించిన క్రీడా మైదానాలను పరిశీలించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో, ఫ్లైఓవర్ల క్రింద ఉన్న స్థలం వృథా కాకుండా చిన్నారులు, యువత మరియు సీనియర్ సిటిజన్ల కోసం ఆట మైదానాలు, వాకింగ్ ట్రాక్‌లు, సేదతీరడానికి బల్లలు ఏర్పాటు చేయాలని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఒక కొత్త ఆలోచనను ప్రతిపాదించారు. ఈ విషయాన్ని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి ఫ్లైఓవర్ల క్రింద క్రీడా మైదానాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. దాని భాగంగా ఎల్.బి.నగర్ కామినేని హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ క్రింద నాసా గుర్తించిన కొన్ని వేల మొక్కలతో ఒక అద్భుతమైన ఆక్సీజన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం అక్కడ ఎంతో మంది ప్రజలు కాలుష్యం లేని స్వచ్ఛమైన వాతావరణంలో వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. అలాగే సాగర్ రింగ్ రోడ్ వద్ద ఆలేఖ్య టవర్స్ నుండి ఎల్.బి.నగర్ వైపు వెళ్లే రహదారిపై కొత్త ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టబడింది. ఆ పనుల్లో భాగంగా 02.02.2022 న సుధీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎస్.ఆర్.డి.పీ మరియు జీ.హెచ్.ఎం.సీ అధికారులతో సమావేశం నిర్వహించి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ఫ్లైఓవర్ క్రింద క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనికి సంబంధించి అధికారులు ప్రతిపాదనలు కూడా పంపారు. దాని తరువాత 09.03.2024 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ స్కై ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. అనంతరం 20.05.2025 న ఎల్.బి.నగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ని కలిసి, గతంలో ఫ్లైఓవర్ల క్రింద క్రీడా మైదానాలకు నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేసి, వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. కమిషనర్ వెంటనే స్పందించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దాని ప్రకారం పనులు ప్రారంభమై ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో ప్రస్తుతం ఆ ఫ్లైఓవర్ క్రింద క్రికెట్ మైదానం, వాలీబాల్ మరియు షటిల్ కోర్టులు పూర్తి స్థాయిలో నిర్మించబడ్డాయి. ఇప్పుడు అక్కడ చిన్నారులు ఉత్సాహంగా ఆటలు ఆడుతూ సమయాన్ని సార్థకం చేసుకుంటున్నారు. అలాగే ఈ క్రీడా మైదానాల్లో చిన్నారులకు ఉచిత ప్రవేశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఆ ప్రదేశంలో ఒక అద్భుతమైన స్తూపం నిర్మించాలని కూడా సూచించారు.

# చెరువులో గుఱ్ఱపుడెక్క ఆకులను తొలగించే కార్యక్రమం ప్రారంభం



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 16:** ఫలించిన సుధీర్ రెడ్డి కృషి.ఎల్.బి.నగర్.నియోజకవర్గ పరిధిలో పలు చెరువుల నందు గుఱ్ఱపుడెక్క ఆకుతో నిండిపోయి విపరీతమైన దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని పలువురు ప్రజలు సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో వారు వెంటనే స్పందించి గత రెండు రోజుల క్రితం(శుక్రవారం) ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు చెరువుల్లో(మాన్సూరాబాద్ పెద్ద చెరువు,హయత్ నగర్ కుమ్మరికుంట) నిండిపోయిన గుఱ్ఱపుడెక్క ఆకులను పరిశీలించిన నేపథ్యంలో సుధీర్ రెడ్డి అక్కడి చుట్టుపక్కల కాలనీవాసులకు ఒక భరోసా ఇవ్వడం జరిగింది.ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇట్టి గుఱ్ఱపుడెక్క ఆకును రెండు,మూడు రోజుల్లో తొలగించే పక్రియ చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.అట్టి హామీల్లో భాగంగా అధికారులు వెంటనే అప్రమత్తమైన హయత్ నగర్ కుమ్మరికుంట చెరువు నందు పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకు తొలగింపు పక్రియ ప్రారంభం చేయడం జరిగింది.ఇట్టి తొలగింపు కార్యక్రమంలో స్థానిక జీ.హెచ్.ఎం.సీ.ఎంటమాలజిస్ట్ సిబ్బంది దగ్గరుండి వారి పర్యవేక్షణలో గుఱ్ఱపుడెక్క ఆకు తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది.దానికి చుట్టుపక్కల కాలనీవాసులు సుధీర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి గుఱ్ఱపుడెక్క పనులు పూర్తి అయిన అనంతరం కాలనీల యందు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే సుధీర్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ వెళ్లిన నేపథ్యంలో వారు ఇట్టి ప్రదేశాల్లో పర్యటించలేకపోవడం జరుగుతుంది అని తెలపడం జరుగుతుంది.అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సుధీర్ రెడ్డి కి మా ధన్యవాదాలు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తాము చేయకుండ పక్కవారిని పనులు చేయకుండా తమ ఉనికిని కాపాడుకునే చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.అట్టి వాస్తవాలు ప్రజలు గమనిస్తున్నారు అని త్వరలోనే వారికి గట్టి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,గోరిగె ప్రదీప్,అధికారులు నీలిమ,దీపక్, విజయలక్ష్మి,బలరాం,బిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మర్మమెరగని "మరణం"

**న్యాయం కోరుతూ ఎస్పీని ఆశ్రయించిన బాధితురాలు**

**రూ.3 లక్షల అప్పుకు రూ.20 లక్షల ఇల్లు రాసుకున్నారని ఆరోపణ**

**భర్త మృతదేహాన్ని రాజస్థాన్‌కు తరలించారని అనుమానం**

**ముగ్గురు పిల్లలతో వచ్చి న్యాయం చేయాలని వేడుకున్న మహిళ**



**భద్రాద్రి కొత్తగూడెం, మణుగూరు, మార్చి 16 (వార్త సంధ్య):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలో ఒక కుటుంబాన్ని కలవరపెడుతున్న అనుమానాస్పద మరణం, ఆస్తి వివాదం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. భర్త మృతికి గల అసలు కారణాలను వెలికితీయాలని కోరుతూ ఒక మహిళ తన ముగ్గురు చిన్నపిల్లలతో కలిసి జిల్లా ఎస్పీని ఆశ్రయించింది. రాజస్థాన్ రాష్ట్రంలోని దోల్పూర్ గ్రామానికి చెందిన రామనాథ్ (36) దశాబ్దం క్రితం ఉపాధి కోసం తెలంగాణకు వచ్చి మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలో నివాసం ఏర్పరుచుకున్నాడు. చిన్న చిన్న పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్న సమయంలోనే అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయని అతని భార్య ఆరోపిస్తోంది.బాధితురాలి వాదన ప్రకారం 2025 నవంబర్ నెలలో తాను భర్తతో కలిసి స్వగ్రామానికి వెళ్లాలని నిర్ణయించుకున్న సమయంలో గ్రామానికి చెందిన ఒక వడ్డీ వ్యాపారి మహిళ తన భర్తను తమ వెంట రానీయకుండా అడ్డుకున్నట్లు ఆమె తెలిపింది. దీంతో తాను ఒంటరిగా రాజస్థాన్ వెళ్లాల్సి వచ్చిందని పేర్కొంది.



అనంతరం పది రోజుల తర్వాత తన భర్త మరణించాడని తెలిసిందని, మృతదేహాన్ని కూడా తనకు తెలియకుండానే స్వగ్రామానికి తరలించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ పరిణామాల వల్ల భర్త మరణం సహజం కాదనే అనుమానాలు తలెత్తాయని బాధితురాలు చెబుతోంది. మరణానికి ముందు జరిగిన సంఘటనలు, తన భర్తను వెంట రానీయకుండా అడ్డుకోవడం, మరణ వార్తను ఆలస్యంగా తెలియజేయడం వంటి అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఆమె కోరింది.అదే సమయంలో మరో వివాదం కూడా మొదలైందని బాధితురాలు పేర్కొంది. వడ్డీ వ్యాపారం చేసే మహిళ తమ ఇంటిని రూ.20 లక్షలకు కొనుగోలు చేశామని చెబుతూ ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించింది. అయితే తన భర్త జీవించి ఉన్న సమయంలో ఇల్లు అమ్మకం గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని, ఎటువంటి రిజిస్ట్రేషన్ జరగలేదని ఆమె స్పష్టం చేసింది.తనకు తెలిసిన మేరకు తన భర్త ఆ మహిళ వద్ద నుంచి కేవలం రూ.3 లక్షలు మాత్రమే అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించారని పేర్కొంది. అయినప్పటికీ రూ.20 లక్షలకు ఇల్లు కొనుగోలు చేశామని చెబుతూ నకిలీ పత్రాలు చూపిస్తున్నారని ఆరోపించింది. ఈ పత్రాల ఆధారంగా తమ కుటుంబాన్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపింది. ఇల్లు ఖాళీ చేయకపోతే చంపేస్తామని బెదిరింపులు వస్తున్నాయని, కొంతమంది వ్యక్తులు తరచూ ఇంటికి వచ్చి మానసికంగా వేధిస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈ పరిస్థితుల్లో తన ముగ్గురు చిన్నపిల్లల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పోలీసు రక్షణ కల్పించాలని కోరింది.భర్త మరణానికి గల అసలు కారణాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పదంగా ఉన్న పత్రాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ఆమె అధికారులను అభ్యర్థించింది. ప్రస్తుతం పోలీసులు ఫిర్యాదును స్వీకరించి ప్రాథమిక వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు అనుమానాస్పద మరణం, మరోవైపు ఆస్తి వివాదం, బెదిరింపుల ఆరోపణలు వెలుగులోకి రావడంతో స్థానికులు కూడా ఈ వ్యవహారాన్ని ఆసక్తిగా గమనిస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాతే అసలు నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# గ్రామ అభివృద్ధి మా లక్ష్యం.

**- నాగర్ గూడ సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్...**





**చేవెళ్ల, మార్చి 16,(వార్త సంధ్య) :** షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామంలోని హెచ్ఎండిఏ ద్వారా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మేము ఎప్పుడు వెన్నంటే ఉంటాం గ్రామాన్ని అభివృద్ధి చేసి దిశలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రక్రియ రెండో విడతలో ఇండ్లు లేనివారికి ఇండ్లు కేటాయిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా పెట్టుకొని మేము పనిచేస్తా ఉన్నాం. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సేవలందిస్తాం.ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులే కాకుండా పరోక్షంగా కూడా మేము నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధి తోడ్పడతాం. అనంతరం నాగర్ గూడ బస్టాండ్ లోని బండ కిట్టు గౌడ్ సొంత నిధులతో ప్రజల దాహాన్ని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోని మైపాల్, అప్సర్,ఈదుల కృష్ణ గౌడ్, ముక్తార్ పరమేష్, గోపాల్ రెడ్డి, వడ్డే జంగయ్య, తిరుమలయ్య, రావుల లింగయ్య, శ్రీనివాస్ యాదవ్, నవీన్,బండ శ్రీకాంత్ గౌడ్, బోటి గారి పవన్ కుమార్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రంగానాయకుల గుట్టలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన తాజా మాజీ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 16:** హయత్ నగర్ డివిజన్‌లోని రంగనాయకుల గుట్ట కాలనీలో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. కాలనీలోని పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులతో మరియు కాంట్రాక్టర్లతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీలో ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈ సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో బురద, నీటి నిల్వల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత కాలనీలో రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని, విద్యార్థులు, వృద్ధులు మరియు మహిళలకు ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన ఇతర మౌలిక వసతులు కూడా దశలవారీగా అభివృద్ధి చేయాలని కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు కుమార్, ఆకుల అరుణ్, బీజేవైఎం డివిజన్ మాజీ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న టి.పి.సి.సి చైర్మన్ మధు యాష్కీ గౌడ్



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 16:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు.

# అంగన్వాడీ కేంద్రంకు గ్యాస్ పొయ్యి మరియుకుక్కర్ అందజేసిన టీడీపీ నాయకులు.



**తిరువూరు,మార్చి16( వార్తా సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** ఎ కొండూరు మండలం కోడూరు గ్రామం లో ఉన్న అంగన్ వాడీ కేంద్రం నందు గ్యాస్ పొయ్యి మరియు కుక్కర్ అవసరం కాగా కోడూరు గ్రామం టీడీపీ ముక్య నాయకులు అయిన యేలినేని చంద్రం మరియు మల్లాది కృపానందం కు విషయం తెలియజేయగ వారు సకాలం లో స్పందించి గ్యాస్ పోయి మరియు రై రైసూ కుక్కర్ అంధజేసారు.ఇ సందర్బంగా అంగన్‌వాడీ సిబ్బంధి వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో టి.డి.పి నాయకులు యేలినేని కృష్ణారావు,సగ్గుర్తి శ్రీనివాసరావు తధితరులు పాల్గొన్నారు.

# తిరువూరు పట్టణం మోదుగు ప్రసాద్ నేతృత్వంలో దేవినేని అవినాష్ జన్మదిన వేడుకలు.



**తిరువూరు,మార్చి16(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ జన్మదినం సందర్భంగా తిరువూరు పట్టణంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. తిరువూరు మున్సిపల్ కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న పరిపూర్ణ బాల బాలికల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలను ప్రత్యేకంగా చిన్నారుల మధ్య జరపాలని భావించిన నాయకులు ఆశ్రమానికి చేరుకుని అక్కడి బాలబాలికలతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆశ్రమంలోని చిన్నారులకు మరియు అక్కడ ఉన్నవారందరికీ అన్నదానం చెసారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవే రాజకీయాల అసలైన లక్ష్యమని, నాయకుల జన్మదినాలను కేవలం వేడుకలుగా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. ముఖ్యంగా అనాథ మరియు నిరాధార చిన్నారులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా వారికి ఆనందాన్ని పంచడం తమకు ఎంతో తృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు కూడా ఎంతో ఆనందంగా కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.నాయకులు వారికి కేక్, మిఠాయిలు పంచిపెట్టి వారితో కొంతసేపు ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా పరిపూర్ణ బాల బాలికల ఆశ్రమ వ్యవస్థాపకులు సిరికొండ నాగేశ్వరరావు (అభి) మరియు వరలక్ష్మి మాట్లాడుతూ, చిన్నారుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మోదుగు ప్రసాద్‌తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఉన్నవారు ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం వల్ల చిన్నారులకు మరింత ధైర్యం, ఆనందం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దేవినేని అవినాష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమంతో జరుపుకున్న ఈ జన్మదిన వేడుక తిరువూరు పట్టణంలో ప్రత్యేకంగా నిలిచింది.

# వేసవిలో వాహన అగ్ని ప్రమాదాలు

**ఈ జాగ్రత్తలు పాటిస్తే మీ బండి సేఫ్!**

**వేడి తీవ్రత వల్ల వాహనాల్లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు**

**చిన్న నిర్లక్ష్యం సైతం పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం**

**వేసవిలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలంటూ నిపుణుల సూచనలు**



వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ వాహనాల్లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు సంభవించే సంఘటనలు పెరుగుతుంటాయి. తీవ్రమైన వేడి కారణంగా వాహనాల్లో విద్యుత్ వైరింగ్ వేడెక్కి, స్పార్క్ ఏర్పడి అగ్ని ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంది. పాత వాహనాల్లో అయితే దెబ్బ తిన్న వైరింగ్, నాణ్యత లేని ఎలక్ట్రానిక్ ఉపకరణాల వాడకం, బ్యాటరీ కనెక్షన్లు పేలిపోవడం వల్ల మంటలు చెలరేగుతాయి. ఇలాంటి సమస్యల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని మెకానిక్‌లు గుర్తించారు. ప్రయాణించేటప్పుడు చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్నందున వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు సూచిస్తున్నారు.సూర్యాపేట జిల్లాలో ఇటీవల ఓ సంఘటన చోటు చేసుకుంది. ఓ ఫొటోగ్రాఫర్‌కు చెందిన కారు షార్ట్ సర్క్యూట్ సంభవించడం వల్ల పూర్తిగా మంటల్లో దగ్ధమైంది. ఇంజిన్ నుంచి పొగలు రావడం గమనించి వెంటనే వాహనం నుంచి దిగిపోవడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఇంజిన్ లోపల వైరింగ్ లోపం వల్ల మంటలు వచ్చినట్లు సమాచారం.ఈ వేసవిలో వాహనదారులు పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే! : వాహనాల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. అంతేకాకుండా ఈ సీజన్‌లో వేడి తీవ్రత చాలా ఎక్కువగా ఉండబోతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు వాహనదారులు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు. వాహనదా రులు తమ వాహనాల్లో ఎలక్ట్రిక్ వైరింగ్‌ను తరుచుగా వాడకపోవడం, బ్యాటరీ టెర్మినల్స్ బిగుతుగా ఉండటం, వాహనం ఫ్యూజ్ వ్యవస్థ సరిగ్గా పని చేస్తుందో లేదో చెక్ చేసుకోవడం అవసరమని చెబుతున్నారు. అంతేకాకుండా వాహనాలను ఎక్కువసేపు ఎండలో నిలిపి ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెట్రోల్ లేదా డీజిల్ లీక్ అయిన సందర్భంలో స్పార్క్ కారణంగా మంటలు చెలరేగే ప్రమాదం ఉందని చెబుతున్నారు.వాహనదారులు వాహనంలోని వైర్లు బయటకు కనిపిస్తే వెంటనే మార్చాలి. దానిలో ఇన్సులేషన్ తెగిపోతే షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉంది.ఫ్యూయల్ లీకేజీ లేకుండా చెక్ చేస్తూ ఉండాలి.బ్యాటరీ నీటి స్థాయి తగ్గిపోతే వేడితో సమస్యలు రావచ్చు.ఒకేసారి ఎక్కువ లోడ్ పెట్టకూడదు. లైట్లు, సౌండ్ సిస్టమ్, ఛార్జర్లు వాడితే విద్యుత్ సిస్టంపై లోడ్ ఎక్కువవుతుంది.ఫ్యూయల్ వేడెక్కితే వెంటనే ఆపేయాలి. అలా ఎక్కువ వేడిగా ఉంటే ఎలక్ట్రిక్ వైర్లు కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది.అలాగే సర్వీసింగ్ సమయంలో కేవలం ఆయిల్ మార్చడం కాకుండా ఎలక్ట్రిక్ వైరింగ్, రిలేలు, ఫ్యూజ్ బాక్స్ కూడా పూర్తిగా నిర్ధారించుకోవాలి. వాహనంలో దుర్వాసన లేదా పొగ కనిపిస్తే వెంటనే బయటికి దిగిపోవాలి. ఇది షార్ట్ సర్క్యూట్ ప్రారంభ సంకేతం కావచ్చు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే విధంగా చిన్న ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వాహనంలోనే పెట్టుకుంటే మంచిది.యాక్సిడెంట్స్ : రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు కారులోని ఇంధనం లీక్ అవ్వటం, రెండు వాహనాల మధ్య జరిగిన రాపిడి వల్ల అగ్ని మంటలు చెలరేగే అవకాశాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఈ మేరకు వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా నడపడం చాలా అవసరం. పొగతాగడం ఆరోగ్యానికి మాత్రమే కాదు, మీ వాహనానికి కూడా ప్రమాదకరమేనని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే మీరు కారులో సిగరెట్ తాగేటప్పుడు ఒకవేళ అది అకస్మాత్తుగా కింద పడినట్లయితే వాహనంలో మంటలు చెలరేగే ప్రమాదం ఉందంటున్నారు. ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కారు డ్రైవ్ చేస్తున్నప్పుడు లేదా కూర్చునప్పుడు కానీ ధూమపానం చేయకుండా ఉండాలని సూచనలు ఇస్తున్నారు.

# పూరి గుడిసెల్లో నివసించే వారికి గుడ్‌న్యూస్

**త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు , ఈ నెలాఖరులో సర్వే**

**నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే యోచనలో సర్కారు**

**పూరి గుడిసెలపై సర్వే నిర్వహించనున్న ప్రభుత్వం**

**గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చాలనే ఉద్దేశంతో సర్వే**



రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. ఈ నేపథ్యంలోనే పూరి గుడిసెలు, టార్పాలిన్‌లతో నిర్మించుకున్న ఇళ్ల సర్వేను సర్కారు నిర్వహించనుంది. హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మార్చి చివరి వారంలో గ్రామాల వారీగా సర్వేను చేపట్టి నివేదికను తయారు చేయనుంది. ఇందులో గుర్తించిన బడుగులకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వనుంది.ఇప్పటికే మంజూరైన ఇళ్లను ఎవరైనా కట్టుకునేందుకు ఆసక్తి చూపించనట్లయితే వారి అనుమతితో సర్వే ద్వారా గుర్తించిన పేదలకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సర్వేలో ప్రస్తుతం పూరి గుడిసెలు ఉండి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను గుర్తిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం 3,24,593 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. వాటిలో 2,63,058 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ఈ సర్వే కొనసాగనున్నట్లుగా తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో ఈ మేరకు సర్కారు నిర్ణయించింది.

**నిర్మితి కేంద్రాల పునరుద్ధరణ :** నిరుపేదలకు చౌక ధరకే ఇంటి నిర్మాణ సామగ్రిని అందించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన నిర్మితి కేంద్రాలను పునరుద్ధరించాలని సర్కారు నిర్ణయించింది. వీటిని మహిళా సంఘాలకు లీజుకు ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇటుక, ఉక్కు లాంటి సామగ్రిని తక్కువ ధరకే అందించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తారు. రాష్ట్రంలో అవసరమైన చోట ఇసుక బజార్లను ప్రారంభిస్తారు. మన ఇసుక వాహనం ద్వారా లబ్ధిదారులకు అందించే విధంగా నిర్ణయం తీసుకున్నారు.ఇప్పటికీ ముగ్గు పోయనివారి ఇళ్లు రద్దు : ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. సొంత ఇళ్లులేని పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇళ్లను నిర్మించుకుంటున్నారు. అయితే కొంతమంది మాత్రం నెలలు గడుస్తున్నప్పటికీ పనులు ప్రారంభించట్లేదు. ఇలాంటి తరహా లబ్ధిదారుల వివరాలపై సర్కారు దృష్టిసారించింది. ఇప్పటికీ ముగ్గు పోయని వారు ఎవరైనా ఉంటే, అలాంటి వారికి మంజూరైన ఇళ్లను రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. డివిజినల్ ఇంజినీర్లు, ఏఈలు క్షేత్రస్థాయికి వెళ్లి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. అయినప్పటికీ కొంతమంది నుంచి సరైన స్పందన కనిపించడం లేదు. దీంతో ఇళ్లు మంజూరైనప్పటికీ గత ఆరు నెలలుగా పునాదులకు ముగ్గు కూడా పోయని లబ్ధిదారుల జాబితాను అధికారులు రూపొందిస్తున్నారు. దీని ఆధారంగానే అలాంటి లబ్ధిదారుల పేర్లను రద్దు చేసి, అర్హుల్లో వేరొకరికి లబ్ధిచేకూర్చేవిధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా దీనిపై పూర్తిస్థాయిలో తమకు ఆదేశాలు రాలేదని అధికారులు చెబుతున్నారు.

**ఈ నెల చివరి నాటికి లక్ష గృహ ప్రవేశాలు :** మార్చి నెల చివరి నాటికి లక్ష ఇళ్లల్లో గృహప్రవేశాలు చేయించడమే లక్ష్యమని తెలంగాణ హైసింగ్ కార్పొరేషన్ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గాతమ్. ఇప్పటికే ఐదు వేల ఇళ్లలో గృహప్రవేశాలు జరిగాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ద్వారా లబ్ధిదారులు తమ సమస్యలను నేరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. వివరాలన్నీ అప్‌లోడ్ చేసినలోగా బిల్లలను చెల్లిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో పలుచోట్ల ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని వివరించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రక్రియ ఉంటుందదన్నారు. మధ్యతరగతి ప్రజలకోసం లాభాపేక్ష లేకుండా సగం ధరకే ఇళ్లు నిర్మించేందుకు కొత్త పాలసీని తీసుకువస్తున్నట్లుగా గౌతమ్ వివరించారు.

# 'కేవైసీ అప్‌డేట్ చేయకపోతే కనెక్షన్ కట్

**తక్షణమే బుక్ చేసుకుంటేనే సిలిండర్'**

**ఈ మెసేజ్‌తో తస్మాత్ జాగ్రత్త**

**కేవైసీ అప్‌డేట్ చేయకపోతే గ్యాస్ కనెక్షన్ కట్ అని సందేశాలు**

**ఫోన్లకు నకిలీ వెబ్‌సైట్ లింకుల్ని పంపుతున్న కేటుగాళ్లు**

**సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తూ మోసాలు**




ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో దేశంలో వంట గ్యాస్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. దీన్ని సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. సిలిండర్ల బుకింగ్ పేరుతో కొత్త తరహా మోసాలకు తెరలేపారు. గ్యాస్ కొరత ఉందనే పుకార్లను నమ్మి, త్వరగా సిలిండర్ పొందాలని ప్రయత్నించే వారే వీరి ప్రధాన లక్ష్యం. వీరి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి కేటుగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

**అప్‌డేట్ చేయకపోతే కనెక్షన్ కట్ :** అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సరఫరా నిలిచిపోతుందని, తక్షణమే బుక్ చేసుకుంటేనే సిలిండర్ లభిస్తుందని నమ్మబలికే సందేశాలను వాట్సాప్, ఎస్‌ఎంఎస్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు పంపిస్తున్నారు. గ్యాస్ సబ్సిడీ ఆగిపోయిందని, మీ గ్యాస్ కనెక్షన్ కేవైసీ అప్‌డేట్ చేయకపోతే కట్ అవుతుందని అంటూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. ఈ సందేశాలతో పాటు పంపే నకిలీ వెబ్‌సైట్ లింకుల్ని నేరగాళ్లు ప్రధాన ఆయుధాలుగా మార్చుకుంటారు. తక్షణమే సిలిండర్ డెలివరీ, అదనపు సిలిండర్లు లభ్యం అంటూ సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇచ్చి అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు.

**మీ ఫోన్‌ను హ్యాక్ చేసి :** ఆన్‌లైన్‌లో ముందుగా డబ్బులు చెల్లిస్తేనే గ్యారెంటీగా గ్యాస్ సరఫరా చేస్తామని సైబర్ నేరగాళ్లు నమ్మబలుకుతారని హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు తెలిపారు. ఒకసారి డబ్బు పంపిన తర్వాత వారు ఫోన్ లిఫ్ట్ చేయబోరని హెచ్చరిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీ కస్టమర్ కేర్ నెంబర్ల కోసం గూగుల్‌లో వెతికినప్పుడు వచ్చే నకిలీ నెంబర్లకు కాల్ చేస్తే, వారు మీ ఫోన్‌ను హ్యాక్ చేసే 'రిమోట్ యాక్సెస్' యాప్‌లను ఇన్‌స్టాల్ చేయిస్తారన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు."కొత్త నంబర్ల నుంచి మీకు గ్యాస్ బుక్ చేస్తాం, తక్కువ ధరతో, తక్కువ సమయంలో గ్యాస్ డెలివరీ అవుతుందని మెసేజ్ వస్తే వాటిలోని లింక్‌లను తెరవొద్దు. క్లిక్ చేస్తే ఏపీకే ఫైల్ మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ అవుతుంది. రెగ్యులర్ డీలర్ నుంచి మాత్రమే గ్యాస్ తీసుకోవాలి. అనుమానం వస్తే గ్యాస్ ఏజెన్సీలను, పోలీసులను సంప్రదించవచ్చు. ప్రస్తుత పరిస్థితులను నేరగాళ్లు వినియోగించుకునే అవకాశాలున్నాయి.

**అధికారిక ప్రకటనలను గమనించాలి :** సిలిండర్ బుకింగ్ లేదా ఆన్‌లైన్ చెల్లింపుల కోసం గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లను లేదా అధీకృత ఏజెన్సీలను మాత్రమే సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు. ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ నమ్మి మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని సూచిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం వల్ల మీ వ్యక్తిగత, ఆర్థిక సమాచారం నేరగాళ్ల చేతికి చిక్కుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. యుద్ధం వల్ల గ్యాస్ కొరత ఏర్పడిందనే పుకార్లను నమ్మే ముందు అధికారిక ప్రకటనలను గమనించాలని పోలీసులు చెబుతున్నారు.

# త్వరలో బీసీల రక్షణ చట్టం

**మాట నిలబెట్టుకునేందుకు కూటమి సర్కార్ కసరత్తు**

**బీసీ రక్షణ చట్టం అమలు దిశగా ప్రభుత్వం అడుగులు**

**ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కసరత్తు**

**ముసాయిదా రూకల్పనకు పలుమార్లు బీసీ మంత్రులు, అధికారుల భేటీ**




బీసీ రక్షణ చట్టం అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. సంబంధిత ముసాయిదా రూకల్పనకు ఇప్పటికే పలుమార్లు బీసీ మంత్రులు, అధికారులు సమావేశమయ్యారు. చట్టంలో విధించబోయే శిక్షలు, న్యాయ రక్షణపై న్యాయనిపుణుల అభిప్రాయాలను ప్రభుత్వం ఇప్పటికే తీసుకుంది. సాధ్యమైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తీసుకురావడానికి ప్రభుత్వం చురుగ్గా ప్రక్రియను నిర్వహిస్తోంది.

**హామీ ఇచ్చిన యువగళం :** రాష్ట్రంలో 138 వెనుకబడిన తరగతులకు చెందిన కులాలున్నాయి. అందులో కొంతమంది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుతనంతోపాటు అణచివేతకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బీసీల రక్షణ చట్టంపై ఎప్పటి నుంచో విస్తృతంగా చర్చ సాగుతోంది. బీసీలకు రక్షణ చట్టం తెచ్చేందుకు కృషి చేస్తామని ఎన్నికల ప్రణాళికలో లోకేశ్ యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చింది.

**రక్షణ చట్టం-2026 :** ప్రభుత్వం ఏర్పడ్డాక పలు దఫాలుగా ఈ దిశగా చర్చలు సాగుతున్నాయి. తాజాగా విజయవాడలో మూడోసారి బీసీ మంత్రులు, అధికారులు సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. బీసీ వ్యక్తులపై జరుగుతున్న అన్యాయాలను నిరోధించేందుకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల రక్షణ చట్టం-2026ను ప్రభుత్వం తీసుకొస్తోంది.

**పూర్తి స్థాయిలో బిల్లు పర్యావేక్షణ :** ముసాయిదా బిల్లులో ముందుగా నేరాల నిర్వచనం, ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు, నేరాలకు విధించే శిక్షలు, బాధితులు, సాక్షుల రక్షణ, పునరావాస చర్యలను పొందుపర్చారు. బెదిరింపు, బహిష్కరణ, వివక్ష, బలవంతంగా గృహాన్ని ఖాళీ చేయించడం, ప్రజాస్థలాల్లో అడ్డుకోవడం, ప్రభుత్వ ప్రయోజనాలు నిరాకరించడం వంటి నేరాలకు ఎలాంటి శిక్షలు విధించాలన్న అంశంపై కసరత్తు చేస్తున్నారు. బిల్లుకు తుదిరూపు ఇచ్చే ముందు అవసరమైన మార్పులు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని అంశాలనూ పరిశీలిస్తోంది.బీసీలో రక్షణ చట్టం గురించి ఏదైతే ముసాయిదా ఉందో దాన్ని 5 జోన్‌ల వారీగా, జీసీ సంఘాలతోనూ, బీసీ ప్రజా ప్రతినిధులతోనూ చర్చించి, మరొకసారి ముఖ్యమంత్రికి తెలియజేస్తాం. చట్టం అమలులోకి రావాలి కాబట్టి, న్యాయ నిపుణుల సూచనలు ఇచ్చారు. దాని ప్రకారం అందరితోనూ చర్చించి అమలులోకి తీసుకువస్తాం. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా అమలు పరుస్తాం - సవిత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి

**మొదటి రాష్ట్రంగా చరిత్ర సృష్టిస్తుంది :** ముందుగా బీసీలకు ఎలాంటి రక్షణ కావాలో కోరుతూ పలుమార్లు బీసీ సంఘాలతో అధికారులు సమావేశమయ్యారు. వారి నుంచి విలువైన సూచనలు, సలహాలు తీసుకున్నారు. బీసీ చట్టం అమలైతే ఈ చట్టాన్ని తెచ్చిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించనుంది.బీసీలు సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు. ఎక్కడ కూడా వారికి అసమానతలు లేకుండా, ఆస్తులకు కానీ, ప్రాణాలకు కానీ, అక్రమ కేసుల విషయంలో కానీ, దూషణ కానీ, సాంకేతికంగా కానీ, వివిధ బహిష్కరణలు లేకుండా వారికి సంపూర్ణ రక్షణ కల్పించాలని తెలుగు దేశం పార్టీ ఉద్దేశం. ఈ రక్షణ చట్టం ద్వారా వారికి అన్నీ వారికి సంబంధించిన హక్కులు కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది -బీదా రవిచంద్ర, ఎమ్మెల్సీ

**కూటమి ప్రభుత్వం ప్రయత్నం :** బీసీ రక్షణ చట్టాన్ని సాధ్యమైనంత త్వరగా తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అన్నివర్గాల అభిప్రాయాలు తీసుకున్నాక బీసీ రక్షణ చట్టం రూపుదాల్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా చర్యలు ముమ్మరం చేస్తుందనే చెప్పవచ్చు. దీంతో బీసీ వర్గానికి చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రత్తిపాడులో హడలెత్తిస్తున్న పెద్దపులి

**రంగంలోకి 'హనుమాన్' బృందాలు**

**ప్రతిపాడు నియోజకవర్గంలోనే బెంబేలెత్తిస్తోన్న పులి**

**జి.కొత్తపల్లి సమీపంలోని నల్లకొండమ్మ ఆలయంపైన కొండల్లో ఉన్నట్లు గుర్తించిన అటవీ అధికారులు**

**డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాల మేరకు హనుమాన్ ప్రత్యేక బృందాలు**



కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గంలోనే పులి స్థానిక ప్రజలను హడలెత్తిస్తోంది. శంఖవరం మండలం మండపం గ్రామం నుంచి పులి వెనక్కి వెళ్లింది. అనంతరం శంఖవరం మీదుగా తిరిగి జి. కొత్తపల్లి సమీపానికి పెద్దపులి చేరుకుంది. జి.కొత్తపల్లి సమీపంలోని నల్లకొండమ్మ ఆలయంపైన కొండల్లో ఉన్న పులి ఉన్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. అదే విధంగా గౌరంపేట, మాసంపల్లి , సిద్ధివరపాలెం, ఆంధ్రశబరిమల, ఎరకాపురం వైపు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

**గేదె దూడను చంపేసిన పులి:** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం క్షేత్రం సమీపంలోని మండపం గ్రామంలో ఆదివారం రాత్రి సంచరించిన పులి అక్కడ గేదె దూడను చంపేసింది. మండపం గ్రామానికి చెందిన పొలం బురయ్య గేదె దూడను చంపింది. పశుసంవర్ధ క శాఖ జేడీ శ్రీధర్ ఆ ప్రాంతానికి వెళ్లి గేదె దూడ కళేబరాన్ని పరిశీలించారు. ఈరోజు ఉదయం మండపం, శంఖవరం మీదుగా వేగంగా కదిలి జి. కొత్తపల్లి సమీపంలోని నల్ల కొండమ్మ గుడి పైన కొండల్లోకి చేరింది. రోడ్డు దాటుతున్న సమయంలో వాహనదారులు పులిని చూశారు.

**పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు:** మాసంపల్లి, జి. కొత్తపల్లి, ఆంధ్రశబరిమల, సిద్ధివారిపాలెం, ఎరకాపురం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు పులిని పట్టుకునేందుకు మొత్తం 11 అటవీ హనుమాన్ ప్రత్యేక బృందాలు ఇక్కడకు చేరుకున్నాయని కాకినాడ డీఎఫ్‌వో రామచంద్రరావు ఈ సందర్భంగా తెలిపారు.ముఖ్యంగా పులి సంచారం ఉన్న రోడ్లను బ్లాక్ చేశామని కాకినాడ డీఎఫ్‌వో రామచంద్రరావు అన్నారు. వ్యవసాయ పనులు చేసే రైతులు అప్రమత్తంగా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాంతాన్ని ఆనుకుని కొండలు, గుట్టలు ఉండటంతో పులి కదలికలు ప్రధానంగా ఆ వైపు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. ప్రజలు దీనిపట్ల ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా తెలిపారు. తగిన ముందు జాగ్రత్తలు తీసుకుని ఈ సమస్యను పరిష్కరించుకుందామని పేర్కొన్నారు.

**కొన్ని నెలలుగా:** గత కొన్ని నెలలుగా పెద్దపులి జిల్లాను వీడకుండా ప్రజలను బెంబేలెత్తిస్తుంది. పగలు, రాత్రీ తేడా లేకుండా తిరుగుతుంది. మాటు వేసి పాడిపశువులను చంపుకు తింటుంది. దాని జాడ కోసం వెతుకుతున్న అధికారులకు చిక్కకుండా పలు ప్రాంతాల్లో దర్జాగా తిరుగుతుందీ పెద్దపులి. తాజాగా ఆవును కొబ్బరి తోటలోకి లాక్కెళ్లి చంపిన వైనం ప్రజల్లో మరింత ఆందోళనకు గురి చేస్తుంది.శ్రీశైలం - నాగార్జునసాగర్ టైగర్ ప్రాజెక్టు నిపుణులు, కాకినాడ జిల్లా అటవీ సిబ్బంది, డీఎఫ్ఓ రామచంద్రరావు ఆధ్వర్యంలో పులిని పట్టుకునేందుకు సమన్వయ ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజల భద్రతకు అటవీ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంది.

**అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన:** పులిని పట్టుకునేంత వరకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిస్తున్నారు. పెద్దపులి తిరిగే పరిసర ప్రాంతాలలో పిల్లల పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అలానే పొలాలకు వెళ్లేందుకు, రహదారుల్లో పులి సంచారం ఎక్కువ ఉండడంతో ఆంక్షలు విధించి రాకపోకలపై దృష్టి పెడుతున్నారు. జనావాసాల్లో పహారా కాసి పట్టుకునే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రజలు అసలు భయాందోళనకు గురికావొద్దని, త్వరలోనే పులి పట్టుకుంటామని అటవీ శాఖ అధికారులు గ్రామస్థులకు హామీ ఇస్తున్నారు.

## బార్లీ నీళ్లతో బీపీ, షుగర్ కంట్రోల్ ఇంకా బోలెడు బెనిఫిట్స్ తెలిస్తే అసలే వదిలిపెట్టరు..!




ఎండలు మండిపోతున్నాయి. మండుతున్న ఎండలకు ఉక్కపోత, డీహైడ్రేషన్ వంటివి సమస్యలు ప్రతి ఒక్కరినీ ఇబ్బందిపెడుతుంటాయి. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు ఎక్కువగా చల్లనీ పానీయాలు, కొబ్బరి బోండాలు, నిమ్మకాయ నీళ్లు, మజ్జిగ వంటివి తీసుకుంటూ ఉంటారు. అయితే, వేసవిలో బార్లీ నీళ్లు కూడా అద్భుతంగా ఔషధంగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎండలకు శరీరంలో నీరు ఆవిరైపోయి డీహైడ్రేషన్ కు గురయ్యేవారికి బార్లీ నీరుతో ఉపశమనం కలుగుతుంది. యాంటి ఆక్సిడెంట్ లు, పోషకాలు బార్లీ నీటిలో అధికంగా ఉంటాయి. బార్లీ నిటి ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది. బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది.బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు. బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు.బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది. బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది.అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది.

## తరచూ కడుపునొప్పి వస్తోందా?

### నిర్లక్ష్యం చేయొద్దంటున్న నిపుణులు

### నెలసరి సమయంలో కాకుండా మహిళల్లో కడుపు నొప్పా?

### వివిధ రకాల అనారోగ్యాలకు ఈ నొప్పి సూచన!



సాధారణంగా మహిళల్లో పీరియడ్స్ టైంలో పొత్తి కడుపులో నొప్పి వస్తుంటుంది. అయితే, ఇలా నెలసరి సమయంలోనే కాకుండా.. అప్పుడప్పుడూ కూడా కడుపునొప్పి రావడం గమనిస్తుంటాం. ఇది చిన్న సమస్యే కదా అని చాలామంది అశ్రద్ధ చేస్తుంటారు. కానీ, ఈ నొప్పి వివిధ రకాల అనారోగ్యాలకు సూచన కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో నొప్పి వచ్చే ప్రదేశాన్ని బట్టి అది ఎలాంటి ఆరోగ్య సమస్యను సూచిస్తుందో తెలుసుకోవడం ముఖ్యమంటున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!ఇన్ఫెక్షన్ కావచ్చు : మూత్రనాళంలో మొదలై పొత్తి కడుపు వరకు నొప్పి చేరుకొంటే దాన్ని మూత్రనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లకు సూచనగా భావించాలంటున్నారు నిపుణులు. కడుపు నొప్పితోపాటు యూరిన్‌కి వెళ్లేటప్పుడు మంట, నొప్పి కూడా యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలే అని పేర్కొంటున్నారు. కొంతమందిలో మూత్రంతోపాటు రక్తం కూడా పడుతుంటే, అసలు నిర్లక్ష్యం చేయవద్దని తెలియజేస్తున్నారు. ఈ ఇన్ఫెక్షన్ ప్రభావం కిడ్నీల వరకు వ్యాపిస్తుందని హెచ్చరిస్తున్నారు. అప్పుడప్పుడూ మూత్ర వ్యవస్థలో కణితులు (గడ్డలు) ఏర్పడటం వల్ల కూడా ఇలా నొప్పి వచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు. కాబట్టి, ఇలా మూత్రనాళం నుంచి పొత్తికడుపు వరకు నొప్పి వస్తున్నట్లయితే వెంటనే సంబంధిత డాక్టర్లును సంప్రదించడం మంచిదని తెలియజేస్తున్నారు. మూత్రపరీక్ష ద్వారా డాక్టర్లు మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్ ఉందో, లేదో తెలుసుకొని, దాన్ని బట్టి చికిత్స చేస్తారని చెబుతున్నారు. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు పొత్తికడుపు దిగువ భాగంలో నొప్పిగా ఉంటుందని ఎశ్రీవజవశ్రీఖఅఎఎశ్రీఱఅఅఎ పేర్కొంది.

**పిల్లల్లో ఊబకాయ సమస్య! - ప్రపంచంలో రెండో స్థానంలో భారత్!!**

పొత్తికడుపు మధ్య భాగంలో : కొంతమంది మహిళలకు పొత్తికడుపు మధ్య భాగంలో నొప్పి వస్తుంటుంది. అంటే, గర్భాశయం, ఫెలోపియన్ ట్యూబ్స్, అండాశయాల్లో ఏదో ఒక దానిలో నొప్పి వస్తున్నట్లు భావించాలని నిపుణులు చెబుతున్నారు. ఇది అండాశయాల్లో సిస్టులు, ఎండోమెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్ వంటి సమస్యలకు సూచన కావచ్చంటున్నారు. కాబట్టి, పొత్తికడుపు మధ్య భాగంలో తరచూ నొప్పి వస్తుంటే మాత్రం డాక్టర్లును సంప్రదించి అసలు సమస్య ఏంటో నిర్ధరించుకోవాలని పేర్కొంటున్నారు.


**బొడ్డు దగ్గర మొదలైతే :** కొన్ని సార్లు కడుపు నొప్పి బొడ్డు దగ్గర మొదలై ఛాతీ వరకు పాకుతుంది. దీంతోపాటు కడుపులో మంటగానూ అనిపిస్తే అది పెప్టిక్ అల్సర్‌కి సూచనగా భావించాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, ఇది రాత్రివేళల్లో ఇబ్బంది పెడుతూ ఉంటుందట. దీంతో పాటు ఒక్కసారిగా బరువు తగ్గడం, ఆహారం జీర్ణం కాకపోవడం, వాంతులవడం వంటి ఇతర లక్షణాలూ ఈ సమస్య ఉన్న వారిలో కనిపిస్తాయని పేర్కొంటున్నారు. కడుపు నొప్పి అనేది పెప్టిక్ అల్సర్ అత్యంత సాధారణ లక్షణమని చీ×ఎ పేర్కొంది.

**కటిభాగంలో :** కొంతమంది మహిళలలో కటిభాగంలో నొప్పి వస్తుంటుంది. నొప్పి తీవ్రత తక్కువగా ఉన్నా నిర్లక్ష్యం చేయవద్దంటున్నారు నిపుణులు. కానీ, మూడు నెలలు లేదా అంతకు మించి ఈ నొప్పి ఉన్నట్లయితే దాన్ని పెల్విక్ కంజెషన్ సిండ్రోమ్‌కి సూచనగా భావించాలని చెబుతున్నారు. దీనికి సత్వరమే చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. కాబట్టి, నొప్పి తీవ్రస్థాయికి చేరుకోకముందే డాక్టర్లును సంప్రదించడం మేలని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో కటి అవయవాల నుంచి వచ్చే నొప్పికి ఎండోమెట్రియోసిస్, అండాశయ తిత్తులు, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ వ్యాధి, ఫిట్జ్ హ్యూ కర్టిస్ సిండ్రోమ్, ఎక్టోపిక్ గర్భం కారణం కావొచ్చని పేర్కొంది.

# రాజస్థాన్‌లోని టోంక్.. ఫ్యామిలీ టూర్‌కి బెస్ట్.. ఏమి చూడాలంటే







జైపూర్ నగరానికి సమీపంలో ఉన్న ఒక చిన్న పట్టణం, టోంక్ రాజస్థాన్‌లోని అత్యంత ఆసక్తికరమైన ప్రదేశాలలో ఒకటి. పాత హవేలీలు, మసీదులకు ప్రసిద్ధి చెందింది. 17వ శతాబ్దంలో స్థాపించబడిన టోంక్ పట్టణం అనేక భవనాలు, మసీదులు, బ్రిటిష్ వలస భవనాలకు ఆతిథ్యమిచ్చింది. ఈ క్రాస్-సాంస్కృతిక పట్టణం రాజ్‌పుత్ భవనాలు, ముస్లిం వాస్తుశిల్పాల మిశ్రమం, ఇది ఈ పట్టణాన్ని ఇతరుల నుండి వేరు చేస్తుంది. సాంస్కృతిక వారసత్వం మరియు అద్భుతమైన నిర్మాణాలతో సమృద్ధిగా ఉన్న టోంక్ ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షిస్తుంది.హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది.బిసాల్దియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం చహమనా పాలకుడు విగ్రహరాజా %×ఎ% చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది గోకర్ణ (శివుడు) భక్తుడైన విగ్రహరాజే నిర్మించబడింది. ఆలయం లోపలి గర్భగుడిలో శివలింగం ప్రతిష్టింపబడి ఉంటుంది. ఈ ఆలయంలో ఒక అర్ధగోళ గోపురం ఉంది. ఎనిమిది ఎత్తైన స్తంభాలపై పూల శిల్పాలు ఉన్నాయి.బిసాల్దియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం %ూ.ఱ%.లో చహమనా పాలకుడు విగ్రహరాజా చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది గోకర్ణ (శివుడు) భక్తుడైన విగ్రహరాజా <sup>ే</sup> నిర్మించబడింది. ఆలయం లోపలి గర్భగుడిలో శివలింగం ప్రతిష్టింపబడి ఉంటుంది. ఈ ఆలయంలో ఒక అర్ధగోళ గోపురం ఉంది. ఎనిమిది ఎత్తైన స్తంభాలపై పూల శిల్పాలు ఉన్నాయి.డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది. ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది. ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.హదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్దిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.హదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్దిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.



## సెకండ్ హ్యాండ్ కారు తీసుకొంటున్నారు

# ముందుగా ఇవి తెలుసుకోండి..!







సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు. ఈ టిప్స్ తెలుసుకొని ఆచరిస్తే సమస్య నుంచి బయటపడవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్‌లు చెక్ చేసుకోవాలి.సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్‌లు చెక్ చేసుకోవాలి.మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.




## ఈసారి ఇలా చేసి చూడండి

## మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు

ఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. కాకరకాయను పెద్దలు మాత్రమే ఇష్టంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి. తర్వాత ఉప్పు వేసిన నీటిలో కొంతసేపు ఉంచాలి. ఇది కాకరకాయలో ఉండే చేదును కొంతమేర తగ్గిస్తుంది. ఆపై కాకరకాయ తొక్కను తీసి చిన్న గుండ్రని ముక్కలుగా కట్ చేసుకోవాలి. విత్తనాలను తీసేయాలి. తరువాత ఉల్లిపాయను కూడా కాకరకాయ పరిమాణానికి సమానంగా చిన్న ముక్కలుగా కోయాలి. ముక్కలు ఒకే సైజులో ఉండేలా చూసుకోవడం ముఖ్యం తద్వారా మిశ్రమం బాగా కలుస్తుంది. దీఇప్పుడు కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలను నీటిలో వేసి సుమారు రెండు నిమిషాలు మరిగించాలి. మరిగిన తర్వాత కాకరకాయ మెత్తబడుతుంది. వెంటనే గ్యాస్ ఆపి, మిశ్రమాన్ని పక్కకు పెట్టి చల్లబరచాలి. చల్లబడ్డాక ఒక పాన్ తీసుకుని అందులో నూనె వేసి బాగా వేడి చేయాలి. నూనె వేడయ్యాక కాకరకాయ ముక్కలు వేసి జీలకర్ర జత చేయాలి. కొద్దిగా పసుపు కూడా వేసి కలిపి మిశ్రమం నూనె పసుపు రంగులోకి మారే వరకు వేయించాలి. కాకరకాయ కూరను మరింత రుచిగా చెయ్యడానికి ఉడికించిన కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు ఒక గిన్నెలో వేసుకొని కొంచెం నూనెలో మధ్య మంట మీద వేయించాలి. తర్వాత వేయించిన సోంపు పొడి, జీలకర్ర పొడి, కొత్తిమీర పేస్ట్, కారం కూడా వేసి కలపాలి. దీనివల్ల కూరకు మంచి వాసన వస్తుంది. ఇప్పుడు రుచికి సరిపడా ఉప్పు వేయాలి. కొంచెం అమ్చూర్ పొడి కూడా వేసి బాగా కలపాలి. అన్ని కలిసిన తర్వాత కొద్దిగా చక్కెర వేసి కలిపితే కాకరకాయ కొంచెం తియ్యగా కూడా ఉంటుందిఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా



సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. కాకరకాయను పెద్దలు మాత్రమే ఇష్టంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి.

# 'వచ్చే వారం గోల్డ్, సిల్వర్ రేట్లు తగ్గే ఛాన్స్!'

### మిడిల్ ఈస్ట్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

### వచ్చే వారంలో బంగారం, వెండి ధరలు దిద్దుబాటుకు లోనయ్యే అవకాశం ఉందన్న అనలిస్ట్‌లు



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, కీలక కేంద్ర బ్యాంకు సమావేశాల నేపథ్యంలో వచ్చే వారం బంగారం, వెండి ధరలు దిద్దుబాటుకు (పెరుగుదల లేదా తగ్గుదల) లోనయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేశారు. పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ పరిణామాలు, ప్రపంచ ద్రవ్య విధానం పథాన్ని ప్రభావితం చేసే కీలక కేంద్ర బ్యాంకు సమావేశాలను పెట్టుబడిదారులు నిశితంగా గమనిస్తారని పేర్కొన్నారు. ఈ క్రమంలో వచ్చే వారం గోల్డ్, సిల్వర్ రేట్లు దిద్దుబాటుకు లోనయ్యే ఛాన్స్ ఉందని తెలిపారు. ఈ వారంలో అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ సమావేశం జరగనుంది. ఆ తర్వాత మార్చి 18న (బుధవారం) ఫెడరల్ రిజర్వ్ తన విధాన నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. ఆ తర్వాత గురువారం యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, శుక్రవారం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాలను పెట్టుబడిదారులు నిశితంగా గమనిస్తారని విశ్లేషకులు అంటున్నారు. ఆ తర్వాత మిడిల్ ఈస్ట్‌లో పరిణామాలు, కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లపై తీసుకున్న నిర్ణయాలు ఆధారంగా వచ్చే వారం బంగారం, వెండి ధరలు హెచ్చు థగ్గులకు లోనయ్యే అవకాశం ఉందన్నారు.'ధరల హెచ్చుతగ్గులు ఆర్థిక మార్కెట్లలో అస్థిరతకు దారితీయొచ్చు'రాబోయే వారంలో బంగారం, వెండి ధరల హెచ్చుతగ్గుల సంకేతాలు ఆర్థిక మార్కెట్లలో అస్థిరతకు దారితీయవచ్చని జేఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఈబీజీ- కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ ప్రణవ్ మోర్ అభిప్రాయపడ్డారు. కాబట్టి పశ్చిమాసియా ప్రాంతంపైనే అందరి దృష్టి ఉంటుందన్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతాయని విస్తృతంగా భావిస్తున్నారని పేర్కొన్నారు."శుక్రవారం కన్సాలిడేషన్ శ్రేణి నుంచి బంగారం ధరలు పడిపోయాయి. గత వారం పసిడి ధరలు దాదాపు 2 శాతం తగ్గాయి. బలమైన యూఎస్ డాలర్ బలహీనపడడం, ముడి చమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ కేంద్ర బ్యాంకులు వడ్డీ రేటు కోతలను ఆలస్యం చేయవచ్చనే ఊహాగానాలు రావడమే అందుకు ప్రధాన కారణం. ఈక్విటీల వంటి రిస్క్ ఆస్తులలో విస్తృత అమ్మకాలు ఉన్నప్పటికీ బంగారం ధరలు తగ్గాయి" అని ప్రణవ్ మోర్ తెలిపారు.తగ్గిన బంగారం, వెండి ధరలు గత వారం దేశీయ మార్కెట్లలో బంగారం, వెండి ధరల్లో కాస్త తగ్గుదల కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో వెండి ధర రూ. 8,850 (3.3 శాతం) తగ్గింది. బంగారం ధర రూ. 3,168 (2 శాతం) తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్లో గత వారంలో కామెక్స్ వెండి ధర దాదాపు 3 డాలర్లు (3.52 శాతం), బంగారం 97 డాలర్లు (2 శాతం) తగ్గింది.స్వల్పకాలిక అస్థిరత ఉన్నప్పటికీ బంగారం, వెండి కీలకమైన పోర్ట్‌ఫోలియో వైవిధ్యాలుగా మిగిలిపోయాయని ఇన్‌క్రెడ్ మనీ సీఈఓ విజయ్ కుప్పా అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల సరఫరా గొలుసులు దెబ్బతినడం, వాణిజ్య మార్గాలను మార్చడం ద్వారా విస్తృత వస్తువుల మార్కెట్లు ప్రభావితమవుతున్నాయని చెప్పారు.యుద్ధం ప్రారంభంలో పెరిగిన ధరలు పశ్చిమాసియా యుద్ధం ప్రారంభంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. భౌగోళిక ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు వేగంగా స్పందించే స్వభావం కలిగిన బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు పెరిగాయి. ఆ తర్వాతి కాలంలో పలు కారణాల వల్ల బంగారం, వెండి ధరలు తగ్గతూ వస్తున్నాయి. వచ్చేవారం కూడా గోల్డ్, సిల్వర్ రేట్లు హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# రూ.20లకే రూ.2 లక్షల ప్రమాద బీమా

### ఎవరు అర్హులు, ఎలా చేరాలంటే

### అల్పాదాయ వర్గాల వారికోసం కేంద్రం సూపర్ స్కీమ్

### తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనాలు!



లైఫ్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. అనుకోని ప్రమాదాలు, విపత్తులు ఏర్పడినప్పుడు వ్యక్తిగతంగా, కుటుంబపరంగా అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. అందుకే, ముందస్తుగానే ప్రమాద బీమా, జీవిత బీమా వంటివి తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే, చాలా మంది ప్రీమియం ఎక్కువగా ఉంటుందనే భావనలో వీటిని తీసుకోవడానికి ముందుకురారు. అలాంటి వారికోసమే కేంద్ర ప్రభుత్వం తక్కువ ప్రీమియంతో ఒక మంచి ఇన్సూరెన్స్ పాలసీని అందిస్తోంది. కేవలం ఏడాదికి రూ.20 కడితే చాలు రూ.2 లక్షల వరకు బెనిఫిట్ పొందొచ్చు. మరి, ఆ స్కీమ్ ఏంటి? ఎవరు అర్హులు? ఎలా చేరాలి? వంటి పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.అల్పాదాయ వర్గాల వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్రం ఈ స్కీమ్‌ను తీసుకొచ్చింది. అదే, "పీఎం సురక్ష బీమా యోజన" ఇది ప్రమాద బీమ్ స్కీమ్. దీనిలో చేరితే చాలా తక్కువ ప్రీమియంతో మంచి ప్రయోజనాలు పొందొచ్చు. ముఖ్యంగా పేద, దిగువ, మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలవారికి ఈ పథకం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ప్రమాదవశాత్తు పాలసీదారుడు మరణించిన సందర్భాల్లో వారి కుటుంబానికి ఆర్థిక భద్రతను కల్పిస్తుంది.ఎవరు అర్హులంటేఈ స్కీమ్‌లో చేరడానికి 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు గల భారతీయ పౌరులందరూ అర్హులే. ఇందు కోసం ఏదైనా దేశంలోని ఏదైనా బ్యాంకు లేదా పోస్టాఫీస్‌లో పొదుపు ఖాతా ఉండాలి.ఒకవేళ ఒకటి కంటే ఎక్కువ బ్యాంకుల్లో సేవింగ్ అకౌంట్స్ ఉంటే అప్పుడు ఏదైనా ఒక్క బ్యాంకు అకౌంట్ ద్వారా మాత్రమే దీనిలో చేరడానికి ఛాన్స్ ఉంటుంది.జాయింట్ అకౌంట్ ఉంటే ఆ ఖాతాలో పేర్లు ఉన్నవారందరూ ఈ పథకంలో చేరడానికి అర్హులు అవుతారు. కూడా పీఎం సురక్ష బీమా స్కీమ్‌లో చేరేందుకు అర్హులు. కానీ, క్లెయిమ్‌ను మాత్రం లబ్ధిదారునికి లేదా నామినీకి భారత కరెన్సీలో చెల్లిస్తారని గుర్తుంచుకోవాలి.ఈ ప్రభుత్వ పథకాల్లో "పెట్టుబడి" పెడుతున్నారా? - మార్చి 31లోపు ఈ పని చేయకపోతే మీ ఖాతా క్లోజ్!ప్రీమియం చెల్లింపు వివరాలిలా :ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరినవారు సంవత్సరానికి కేవలం రూ.20 కడితే సరిపోతుంది.వాస్తవానికి ఈ ప్రీమియం మొత్తాన్ని ్రామీాద్ పథకానికి అనుసంధానం చేసిన మీ బ్యాంకు ఖాతా నుంచి డెబిట్ చేస్తారు.ఏటా జూన్ 1 తర్వాత ఆటో డెబిట్ పద్ధతిలో మీ అకౌంట్ నుంచి ఈ బీమా ప్రీమియంను కట్ చేస్తారు. దీని కాలపరిమితి వచ్చేసి ఏడాది ఉంటుంది.ప్రయోజనాలు :ఈ స్కీమ్‌లో చేరిన వ్యక్తి ప్రమాదవశాత్తు చనిపోయినా లేదా పూర్తిగా అంగవైకల్యానికి గురి అయినా, బాధిత కుటుంబానికి లేదా నామినీకి రూ.2 లక్షల పరిహారం అందుతుంది.ఒకవేళ పాలసీదారుడు పాక్షిక వైకల్యానికి గురైతే రూ.1 లక్ష పరిహారం పొందుతారు.ఏదైనా అనుకోని ప్రమాదంలో రెండు కళ్లు పూర్తిగా కోల్పోయినా లేదా రెండు చేతులు/కాళ్లు కోల్పోయినా, శాశ్వత వైకల్యంగా గుర్తించి రూ.2 లక్షలు పరిహారం అందజేస్తారు.ఒక కాలు లేదా ఒక చెయ్యి, ఒక కంటి చూపు కోల్పోతే మాత్రం దానిని పాక్షిక వైకల్యంగా గుర్తించి రూ.1 లక్ష పరిహారంగా చెల్లిస్తారు.బీమా ఎప్పుడు వర్తిస్తుందిపీఎం సురక్షా బీమా యోజన స్కీమ్ అనేది సహజ విపత్తుల వల్ల జరిగిన ప్రమాదాల వల్ల మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు మాత్రమే వర్తిస్తుంది. సూసైడ్ చేసుకున్న సందర్భాల్లో ఇది వర్తించదు.ఒకవేళ పాలసీదారుడు హత్యకు గురైతే మాత్రం ఈ స్కీమ్ ద్వారా బీమా కవరేజ్ పొందవచ్చు.అలాగే, పీఎంఎస్‌బీవై పథకం అనారోగ్యం, సహజ మరణాలకు వర్తించదని గుర్తుంచుకోవాలి. దీనిలో వెయిటింగ్ పీరియడ్ అంటూ ఏమీ ఉండదు. స్కీమ్‌లో చేరినప్పటినుంచే కవరేజీ వర్తిస్తుంది.ఎలా చేరాలంటేపీఎంఎస్‌బీవై స్కీమ్‌ను అన్ని ప్రభుత్వ రంగ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి, సాధారణ బీమా సంస్థల నుంచి పొందవచ్చు.బ్యాంకులు వారి చందాదారుల కోసం ఫ్రీగా ఈ స్కీమ్‌ను అమలు చేసేందుకు సాధారణ బీమా సంస్థలతో కలిసి పనిచేస్తున్నాయి.ఇందులో చేరేందుకు మీరు  ద్వారా అప్లికేషన్ ఫారమ్‌ను డౌన్లోడ్ చేసుకోవాలి. ఆపై అందులో పేర్కొన్న వివరాలను నమోదు చేసి మీ బ్యాంకులో అందించాలి.కొన్ని బ్యాంకులు ాామీా ఆధారిత నమోదు ప్రక్రియనూ అందిస్తున్నాయి. నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా ఇందులో చేరవచ్చు.అలాగే, ఆన్‌లైన్‌లో కూడా పీఎం సురక్ష బీమా యోజన స్కీమ్‌లో చాలా సులభంగా చేరవచ్చు.

# మీకు "బ్యాంక్ అకౌంట్" ఉందా

### వెంటనే ఈ పని చేయండి!

### నామినీ విషయంలో కొత్త నిబంధనలు

### ఎవరికి ఎంత వాటా దక్కాలనే విషయంలో క్లారిటీ ఇస్తే బెటర్ అంటున్న నిపుణులు




మనం ఎలాంటి చిన్న ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలన్నా ఏదో ఒక బ్యాంకులో అకౌంట్ ఉండాల్సిందే. ఇదే క్రమంలో ఒక్కొక్కరు అవసరాలను బట్టి మూడ్నాలుగు ఖాతాలను ఓపెన్ చేస్తుంటారు. అయితే, బ్యాంకులో అకౌంట్ ఉన్నవారందరూ ఒక పని తప్పనిసరిగా చేయాలని సూచిస్తున్నారు నిపుణులు. మరి, ఆ పని ఏంటి? అది చేయకపోతే ఎలాంటి ప్రాబ్లమ్స్ ఫేస్ చేయాల్సి ఉంటుంది? ఇప్పుడు చూద్దాం.మన దేశంలోని వివిధ బ్యాంకుల్లో లక్షల కోట్ల రూపాయలు "అన్ క్లెయిమ్డ్ డిపాజిట్స్"గా పడి ఉన్నాయి. స్వయంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విషయం వెల్లడించింది. అంటే.. బ్యాంకు అకౌంట్లలో ఉన్న ఆ డబ్బును ఎవరూ వెనక్కి తీసుకోవడం లేదన్నమాట. అందుకు ముఖ్యకారణం ఖాతాదారుడు నామినీని ఎంచుకోకపోవడమే! దీంతో మరణించిన ఖాతాదారుల కుటుంబ సభ్యులు చాలా మంది ఆ డబ్బును క్లెయిమ్ చేసుకోలేకపోతున్నారు. అంతేకాదు, కొన్ని సందర్భాల్లో ఖాతాదారులు, నామినీ మరణించిన తర్వాత బ్యాంకు అకౌంట్లో డబ్బు ఉన్న సంగతి కూడా వారసులకు తెలియడం లేదు. అందుకే, బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరూ ఇప్పుడే మీ అకౌంట్‌కు నామినీని యాడ్ చేశారో, లేదో చెక్ చేసుకొని, ఆ పనిని పూర్తి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.నామినీ యాడ్ చేశామా, లేదా అని తెలుసుకోవడమెలానార్మల్‌గా బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేస్తున్నప్పుడే నామినీ పేరు యాడ్ చేస్తుంటారు. అయితే, కొన్ని సందర్భాల్లో అలా జరగదు. చాలా మంది తాము నామినీ యాడ్ చేశామో లేదో మర్చిపోతుంటారు. మీరు అకౌంట్‌కు నామినీని యాడ్ చేశారో లేదో తెలుసుకోవడానికి అత్యంత సౌకర్యవంతమైన విధానం మీ బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లడమే. అక్కడ సంబంధిత వివరాలు తెలుసుకోవాలి. ఒకవేళ యాడ్ చేయనట్లయితే నామినీ ఫామ్‌ను నింపి సమర్పిస్తే సరిపోతుంది.అలాగే, ప్రస్తుతం అన్ని బ్యాంకులూ అధికారిక మొబైల్ యాప్స్‌ను కస్టమర్లకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. తద్వారా బ్యాంకుకు వెళ్లకుండానే మొబైల్‌లో ఉన్న సంబంధిత యాప్‌లోనే సింపుల్‌గా నామినీ వివరాలు చెక్ చేసుకునే వీలు కల్పిస్తున్నాయి. కాబట్టి, మీరూ మీ బ్యాంక్ యాప్ ఓపెన్ చేసి నామినీ వివరాలు యాడ్ చేశారో లేదో చెక్ చేసుకోండి. ఒకవేళ యాడ్ చేయకపోతే వెంటనే మొబైల్ యాప్ ద్వారా ఆ పనిని పూర్తి చేయండి. అయితే, మీ బ్యాంక్ అకౌంట్‌కు నామినీ పేర్లను నమోదు చేసేటప్పుడు, వారి ఫోన్ నంబరు, ఇ-మెయిల్ ఐడీ వంటి వివరాలు కూడా ఇవ్వాలి. ఈ వివరాలు ఇవ్వడం ద్వారా అవసరమైన సందర్భంలో బ్యాంకు వారిని సులువుగా సంప్రదించగలదు."క్రెడిట్ కార్డు" వాడుతున్న వ్యక్తి చనిపోతే - దానిపై ఉన్న బిల్లు ఎవరు కట్టాలి నామినీ కొత్త నిబంధనలిలా..ఇప్పటి వరకు బ్యాంకు ఖాతాలు, లాకర్లు ఉన్నవారికి ఒక్కరినే నామినీగా పేర్కొనే ఛాన్స్ ఉండేది. కానీ, నవంబరు 1, 2025 నుంచి నలుగురు వ్యక్తులను నామినీగా ఎంచుకునే కొత్త నిబంధనలను తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. అంటే, ఈ రూల్స్ ప్రకారం ఇకపై మీరు మీ అకౌంట్‌కు ఒకేసారి నలుగురిని నామినీలుగా పేర్కొనవచ్చు. అంతేకాదు, ఎవరికి ఎంత వాటా(శాతం) వెళ్లాలి అన్న దానిపై కూడా మీరే నిర్ణయం తీసుకోవచ్చు. ఉదాహరణకు జీవిత భాగస్వామికి 50 శాతం, మిగతాది పిల్లలకు అన్నట్లు పంపకాలు చేయొచ్చు.లాభాలేమిటిమీ సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్‌కు నామినీ వివరాలు అందించడం ద్వారా మీ మరణానంతరం మీరు సంపాదించిన డబ్బులు మీకు ఇష్టమైన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరతాయి.మీరు పొదుపు చేసిన మనీ ఎవరికి చెందాలనే విషయంలో మీకు పూర్తి స్వేచ్ఛ, స్పష్టత ఉంటాయి.ఖాతాదారుడి మరణానంతరం ఫ్యామిలీ మెంబర్స్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా డబ్బులను వెనక్కి తీసుకోగలుగుతారు.బ్యాంకుల్లో ఎవరూ పట్టించుకోని డబ్బు మొత్తం గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది.యాడ్ చేయకపోతే ఎదురయ్యే ఇబ్బందులిలా!బ్యాంక్ అకౌంట్‌కు నామినీ యాడ్ చేయకపోతే ఖాతాదారుడు అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే కుటుంబ సభ్యులు అతని ఖాతాలో ఉన్న డబ్బులు పొందడం కోసం కోర్టులు, బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. లీగల్ హెయిర్ సర్టిఫికెట్, అఫిడవిట్ అంటూ రకరకాల డాక్యుమెంట్స్ సమర్పించాల్సి ఉంటుంది. ఇలా నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావొచ్చంటున్నారు నిపుణులు. అందుకే, ముందుగానే మీ బ్యాంకు ఖాతాకు నామినీ యాడ్ చేసుకోవడం బెటర్ అంటున్నారు.

# భారీ నష్టాలు ఎదుర్కొన్న ఎస్‌బీఐ...

### అత్యధికంగా రూ.89 వేల కోట్ల లాస్




గతవారం స్టాక్ మార్కెట్లలో చోటుచేసుకున్న భారీ పతనం దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలను తీవ్రంగా దెబ్బతీసింది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అత్యధికంగా నష్టపోయింది. ఒక్కవారంలోనే ఎస్ బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ (ఎం-క్యాప్) రూ.89,306.22 కోట్లు తగ్గి రూ.9,66,261.05 కోట్లకు పడిపోయింది. మొత్తంగా దేశంలోని టాప్-10 కంపెనీలు కలిపి రూ.4.48 లక్షల కోట్ల సంపదను కోల్పోయాయి.పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణంపై ఆందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో అన్ని రంగాల్లో అమ్మకాల వెల్లువ కొనసాగింది. ఈ వారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 4,354 పాయింట్లు, నిఫ్టీ 1,299 పాయింట్లు నష్టపోయాయి.ఎస్‌బీఐ తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ భారీగా నష్టపోయింది. ఈ బ్యాంక్ మార్కెట్ విలువ రూ.61,715 కోట్లు తగ్గి రూ.12,57,391 కోట్లకు చేరింది. అలాగే, బజాజ్ ఫైనాన్స్ రూ.59,082 కోట్లు, టీసీఎస్ రూ.53,312 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ రూ.42,205 కోట్ల చొప్పున తమ మార్కెట్ విలువను కోల్పోయాయి.వీటితో పాటు భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ఐసీ, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి కంపెనీలు కూడా వేల కోట్ల రూపాయల నష్టాలను చవిచూశాయి. అయితే, రూ.33,289 కోట్ల నష్టం ఎదురైనప్పటికీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే అత్యంత విలువైన కంపెనీగా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది.

# విమాన ప్రయాణికులకు అలర్ట్

### గల్ఫ్ దేశాలకు ఎయిర్ ఇండియా, ఇండిగో విమానాలు రద్దు!




పశ్చిమాసియాలో ముదురుతున్న ఇరాన్-అమెరికా యుద్ధ ఉద్రిక్తతలు సామాన్యుల ప్రయాణాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. భద్రతా కారణాలు, యూఏఈ విమానాశ్రయాల్లో విధించిన ఆంక్షల నేపథ్యంలో ప్రముఖ భారతీయ విమానయాన సంస్థలు ఆదివారం (మార్చి 15) తమ సర్వీసులను రద్దు చేశాయి. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో సంస్థలు ఈ మేరకు కీలక ప్రకటనలు విడుదల చేశాయి.ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు పశ్చిమాసియాలోని వివిధ నగరాలకు వెళ్లాల్సిన పలు విమానాలను రద్దు చేశాయి. ముఖ్యంగా దుబాయ్, అబుదాబి, ఇతర గల్ఫ్ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు ఇండిగో సంస్థ కూడా దుబాయ్‌కు నడిపే తన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. యుద్ధం కారణంగా గగనతలంలో నెలకొన్న అస్థిరత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థలు తెలిపాయి.విమానాలు రద్దైన నేపథ్యంలో ప్రయాణికులకు పూర్తి రిఫండ్ లేదా తదుపరి అందుబాటులో ఉన్న విమానాల్లో ఉచితంగా టికెట్ మార్చుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణానికి సిద్ధమయ్యే ముందు విమానయాన సంస్థల అధికారిక వెబ్‌సైట్లు లేదా మొబైల్ యాప్‌ల ద్వారా తమ ఫ్లైట్ స్టేటస్‌ను సరిచూసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇరాన్-అమెరికా మధ్య క్షిపణి దాడులు జరుగుతున్న తరుణంలో యూఏఈ ప్రభుత్వం తమ గగనతలం, విమానాశ్రయాలపై కఠిన ఆంక్షలు విధించింది. క్షిపణుల ముప్పు పొంచి ఉన్నందున అంతర్జాతీయ విమానాల రాకపోకలను పరిమితం చేశారు.

# ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో భారత్ హవా

### మూడో స్థానంలో 229 మంది



ప్రముఖ మ్యాగజైన్ ఫోర్బ్స్ 2026 సంవత్సరానికి గాను ప్రపంచ కుబేరుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో అత్యధిక బిలియనీర్లు ఉన్న దేశంగా అమెరికా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, చైనా రెండో స్థానంలో కొనసాగుతోంది. మొత్తం 229 మంది బిలియనీర్లతో భారత్ మూడో స్థానంలో నిలిచి తన సత్తాను చాటింది. ఇటీవల విడుదలైన ఈ నివేదిక ప్రకారం అమెరికాలో 989 మంది, చైనాలో 610 మంది కుబేరులు ఉన్నట్లు వెల్లడైంది.గత ఏడాదితో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. కొత్తగా 390 మంది ఈ జాబితాలో చేరడంతో మొత్తం కుబేరుల సంఖ్య 3,400 దాటింది. అంటే సగటున రోజుకు ఒకరు బిలియనీర్‌గా మారారన్నమాట. భారత్ తర్వాత జర్మనీ (212), రష్యా (147) దేశాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ ఏడాది జాబితాలో ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ దేశాల నుంచి కూడా తొలిసారిగా బిలియనీర్లు చోటు దక్కించుకోవడం విశేషం.ఈ జాబితాలో యువత సత్తా చాటడం మరో ముఖ్యమైన అంశం. భారత సంతతికి చెందిన 22 ఏళ్ల సూర్య మిధా, స్వశక్తితో అత్యంత పిన్న వయస్కుడైన బిలియనీర్‌గా రికార్డు సృష్టించారు. తన స్నేహితులతో కలిసి స్థాపించిన 'మెర్కార్' అనే ఏఐ రిక్రూటింగ్ టూల్ అతడిని ఈ స్థాయికి చేర్చింది. బ్రెజిల్‌కు చెందిన 20 ఏళ్ల అమెలీ వోయిగ్ట్ ట్రెజెస్ వారసత్వ సంపదతో ప్రపంచంలోనే అత్యంత పిన్నవయస్కురాలైన బిలియనీర్‌గా నిలిచారు.వీరితో పాటు పలువురు ప్రముఖ సెలబ్రిటీలు కూడా 2026లో బిలియనీర్ల క్లబ్‌లో అడుగుపెట్టారు. వీరిలో అమెరికన్ పాప్ సింగర్ బెయాన్సే, టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్, ర్యాపర్ డాక్టర్ డ్రే, హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరాన్ వంటి వారు ఉన్నారు.







## భార్య, గర్ల్‌ఫ్రెండ్ మధ్య 61వ బర్త్ డే వేడుక జరుపుకున్న అమీర్ ఖాన్


బాలీవుడ్ 'మిస్టర్ పర్‌ఫెక్ట్' అమీర్ ఖాన్ తన 61వ పుట్టినరోజును (మార్చి 14) కుటుంబ సభ్యుల మధ్య ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఎలాంటి ఆడంబరాలు లేకుండా కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య ఆయన ఈ వేడుకను నిర్వహించడం విశేషం. ఇంట్లోనే జరిగిన ఈ సాదాసీదా సెలబ్రేషన్స్‌లో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ వేడుకలో అమీర్ ఖాన్ ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో పాటు ఆయన పిల్లలు జునైద్ ఖాన్, ఐరా ఖాన్, ఆజాద్ రావు ఖాన్ పాల్గొన్నారు. విశేషమేమిటంటే, అమీర్ ఖాన్ ఇద్దరు మాజీ భార్యలు రీనా దత్తా మరియు కిరణ్ రావు కూడా ఈ పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి ఆత్మీయంగా గడపడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన వీడియోను టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆయన తన భార్య సఫా బేగ్‌తో కలిసి ఈ వేడుకకు హాజరయ్యారు. వీడియోలో అమీర్ ఖాన్ సింపుల్‌గా స్ట్రిప్డ్ టీ-షర్ట్, బ్లాక్ ప్యాంట్‌లో కనిపించగా, గౌరీ స్ప్రాట్ గ్రీన్ కలర్ డ్రెస్‌లో మెరిశారు. కేక్ కట్ చేసే సమయంలో ఐరా ఖాన్ కొవ్వొత్తికి బదులుగా లైటర్ వెలిగించగా, అమీర్ దానిని ఊదుతూ నవ్వులు పూయించారు. అనంతరం ఐరా తన తండ్రి ముఖానికి కేక్ పూసి సరదాగా అల్లరి చేసింది. తర్వాత అమీర్ తన చేతులతో ముందుగా ఆజాద్‌కు, ఆ తర్వాత ఐరా, గౌరీ, జునైద్‌లకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ పఠాన్ స్పందిస్తూ, "అమీర్ భాయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఐరా ఖాన్ తన అగత్సు ఫౌండేషన్ ద్వారా మానసిక ఆరోగ్యంపై చేస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయం" అని పేర్కొన్నారు. అమీర్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా సినీ పరిశ్రమ నుంచి కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కిరణ్ రావు అమీర్ ప్రొడక్షన్ హౌస్ వీడియోను షేర్ చేస్తూ, "నా ఫరెవర్ సికందర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు. అలాగే అమీర్ ఖాన్‌తో కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన కాజోల్ కూడా పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆయనకు విష్ చేశారు. ఇదిలా ఉంటే, లాల్ సింగ్ చడ్డా తర్వాత కొంత విరామం తీసుకున్న అమీర్ ఖాన్ గత ఏడాది 'సితారే జమీన్ పర్'తో మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. ప్రస్తుతం ఆయన నిర్మాణ రంగంలోనూ బిజీగా ఉన్నారు.ప్రస్తుతం సన్నీ డియోల్ నటిస్తున్న 'లాహోర్ 1947' చిత్రాన్ని అమీర్ ఖాన్ నిర్మిస్తున్నారు. అలాగే ఈ ఏడాది జనవరిలో విడుదలైన 'హ్యాపీ పటేల్: ఖతర్నాక్ జాసూస్'లో అతిథి పాత్రలో కనిపించారు.

## బాలీవుడ్‌లో మరో ఛాన్స్.. రాజ్‌కుమార్ రావుతో కీర్తి సురేష్ 'రఫ్తార్' రిలీజ్ డేట్ ఫిక్స్

సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ ఇప్పుడు బాలీవుడ్‌లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. తెలుగు, తమిళ భాషల్లో అగ్ర హీరోలతో సినిమాలు చేసిన ఆమె ఇటీవల హిందీ చిత్రాల్లో కూడా అవకాశాలు అందుకుంటోంది. ఈ క్రమంలో తాజాగా ఆమె నటించిన మరో హిందీ సినిమా 'రఫ్తార్' విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావుకు జంటగా కీర్తి సురేష్ నటించిన తాజా చిత్రం 'రఫ్తార్'. వెండితెరపై ఈ ఇద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రమిది. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే బాలీవుడ్‌లో మంచి నటుడిగా గుర్తింపు పొందిన రాజ్‌కుమార్ రావుతో కీర్తి జోడీ ఎలా ఉంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన విడుదల తేదీని ప్రకటించారు. 'రఫ్తార్' సినిమాను జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. యాక్షన్, ఎమోషన్ మిళితంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. అమెజాన్ వీ+వీ స్టూడియోస్, ఎ క్యాంపె ఫిల్మ్స్ సంస్థలపై ఈ సినిమా రూపొందుతోంది. దర్శకుడు ఆదిత్య నింబల్కర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి రాజ్‌కుమార్ రావు భార్య పత్రలేఖ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు సినిమా నుంచి హీరో, హీరోయిన్ ఫస్ట్ లుక్‌లు విడుదల కాకపోయినా పోస్టర్‌ను బట్టి ఇది డెప్త్ ఉన్న కథగా ఉండబోతుందని తెలుస్తోంది. సినిమాలో రాజ్‌కుమార్ రావు ఓ యువకుడిగా కనిపించగా, అతనికి సమానంగా పోటీ ఇచ్చే బలమైన పాత్రలో కీర్తి సురేష్ కనిపించనుందని సమాచారం. ఈ చిత్రంలో రాజ్‌కుమార్ రావు, కీర్తి సురేష్‌తో పాటు అనురాగ్ ఠాకూర్, రోహన్ వర్మ, తన్యా మానిక్తలా, రజత్ కపూర్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కథకు అనుగుణంగా విభిన్నమైన పాత్రలు ఈ సినిమాలో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే రాజ్‌కుమార్ రావు ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. త్వరలోనే ఆయన నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానున్న 'టోస్టర్' అనే సినిమాలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ఆయన సరసన సన్యా మల్హోత్రా హీరోయిన్‌గా నటిస్తోంది. ఫరా ఖాన్, అభిషేక్ బెనర్జీ, అర్చనా పూరన్ సింగ్ వంటి నటీనటులు కూడా ఇందులో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మొత్తానికి 'రఫ్తార్' సినిమా ద్వారా కీర్తి సురేష్ మరోసారి బాలీవుడ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ఆమెకు హిందీ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తీసుకువస్తుందా లేదా అనేది చూడాలి.



## ఆనంద్ దేవరకొండ బర్త్ డే.. వదినమ్మ రష్మిక స్పెషల్ విషెస్



ఇటీవలే టాలీవుడ్ జంట రష్మిక- విజయ్ దేవరకొండ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన గ్రాండ్ వెడ్డింగ్‌లో ఈ లవ్ బర్డ్స్ ఒక్కటయ్యారు. ఇరువురి సంప్రదాయ పద్ధతుల్లో వీరిద్దరి పెళ్లి వేడుక గ్రాండ్‌గా జరిగింది. ఈ పెళ్లిలో ?అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు మాత్రమే సందడి చేశారు. తాజాగా ఇవాళ విజయ్ తమ్ముడు ఆనంద్ దేవరకొండ బర్త్ డే కావడంతో వదినమ్మ రష్మిక స్పెషల్ విషెస్ తెలిపింది. మరిది ఆనంద్ దేవరకొండతో కలిసి డ్యాన్స్ చేసింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విజయ్ దేవరకొండతో పెళ్లి తర్వాత ఆనంద్ జరుపుకుంటోన్న తొలి పుట్టనరోజు కావడం మరో విశేషం.





## నభా నటేశ్ నాగబంధం.. నమోరే సాంగ్ రిలీజ్

విరాట్ కర్ణ, నభా నటేశ్, ఐశ్వర్య మీనన్ ప్రధానపాత్రల్లో వస్తోన్న తాజా నాగబంధం. ఈ మూవీకి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ఈ సినిమాలో జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేశారు. నమో రే నమోరే అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు శ్రీ హర్ష లిరిక్స్ అందించగా.. జునైద్ కుమార్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్‌ను సింధూజ శ్రీనివాసన్, ఐశ్వర్య దరూరి
ఆలపించారు. ఈ మూవీని ఎన్‌ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ పతాకంపై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా రిలీజైన నమో రే పాటను అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని ప్రతిబింబించే భారీ సెట్లో చిత్రీకరించారు. ఆ నారాయణుడిని కీర్తిస్తూ సాగే ఈ ఆధ్యాత్మిక పాటకు వెయ్యి మంది డ్యాన్సర్స్ పాల్గొనగా.. భారతీయ నృత్య కళల వైవిధ్యం, ఐక్యతను ప్రతిబింబించేలా అద్భుతమైన విజువల్స్‌తో ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోంది.

## టాప్ ప్లేస్‌లో ఓజీ హీరోయిన్ మూవీ.. టాలీవుడ్ నిర్మాత ప్రశంసలు

ఓజీ హీరోయిన్ ప్రియాంక మోహన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం మేడ్ ఇన్ కొరియా. ఆర్.ఏ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ మూవీ మార్చి 12న నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చేసింది. తన కోరికతో కొరియా వెళ్లిన యువతి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొందన్న కోణంలో ఈ మూవీని తెరకెక్కించారు. ప్రస్తుతం ఈ మూవీపై పలువురు స్టార్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. కోలీవుడ్ ప్రముఖులు ముఖ్యంగా ప్రియాంక మోహన్ నటనను కొనియాడుతున్నారు. తాజాగా ఈ చిత్రంపై టాలీవుడ్ నిర్మాత సూర్యదేవర నాగవంశీ సైతం ట్వీట్ చేశారు. మనసుకు నచ్చే అద్భుతమైన కథనం, దృశ్యాలు, ప్రియాంక మోహన్ పాత్రలోని అమాయకత్వం ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ప్రియాంక మోహన్ చాలా అద్భుతంగా నటించారని అన్నారు. డైరెక్టర్‌తో పాటు చిత్రబృందానికి అభినందనలు చెబుతూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఈనెల 12న స్ట్రీమింగ్ వచ్చేసిన ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో దూసుకెళ్తోంది. ఇండియన్ సినిమాల జాబితాలో నంబర్‌వన్‌గా ట్రెండ్ ?అవుతోంది. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులో ఉంది. ఇంకెందుకు ఆలస్యం.. వెంటనే ఈ మూవీని ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయండి.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.